[illegible]

[illegible]

[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

నెహ్రూ బాల పుస్తకాలయం

భారతి

రచన

రా. అ. పద్మనాభన్

అనువాదం

చల్లా రాధాకృష్ణశర్మ

చిత్రాలు

గోపులు



నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా
కొత్త ఢిల్లీ

1987 (*Saka* 1909)

Subramania Bharati *(Telugu)*

Published by Director, National Book Trust, India, A-5 Green Park, New Delhi-110016 and printed by Jupiter Offset Press, B-10/3, Jhilmil Industrial Area, Delhi-110032

ఛాయాచిత్రాలిచ్చి తోడ్పడిన ఈ క్రింది వారికి మా కృతజ్ఞత

1. తమిళనాడు ప్రభుత్వం వారి సమాచార శాఖ
2. 'హిందు', మదరాసు
3. శ్రీ రా.అ. పద్మనాభన్

భారతి పుట్టిన యిల్లు



వరప్రసాదం

జీవితంలో తరువాతి కాలంలో ఏ వృత్తి అవలంబించి ఎలా స్థిర పడతామో, ఆ విషయాన్ని మనలో చాలామంది పసిగట్టలేరు. కాని కొందరు మాత్రం చిన్నతనం లోనే తమలో ఉన్న ప్రతిభను గ్రహిస్తారు జీవితంలో తాము ఎలా స్థిర పడేదీ వాళ్ళకి తెలుస్తుంది. అలాంటివాళ్లు అదృష్టవంతులు !

ముఖ్యంగా మహా కవులకీ, సంగీత విద్వాంసులకీ చిన్నతనంలోనే తమ జీవిత మార్గం ఏమిటో చక్కగా తెలుస్తుంది. వాళ్ళని మనం సహజ కవులనీ, సహజ సంగీత విద్వాంసులనీ అంటున్నాము. మేధావులనీ అంటున్నాము.

అయితే ఇలా పుట్టుకతోనే కవులుగానో సంగీత విద్వాంసులుగానో రూపొందే వారిని వాళ్ళ తలిదండ్రులు గాని ఇరుగు పొరుగు వారుగాని అలా గుర్తించ గలుగు తున్నారా? కొన్ని సమయాలలోనే అలా చెయ్యగలుగుతున్నారు.


నూరేళ్ళకు మునుపు తమిళనాడులో దక్షిణంగా తిరునెల్వేలి జిల్లాలో ఎట్టయ పురం అనే ఊళ్ళో చిత్రభాను నామ సంవత్సరం కార్తీక మాసం మూలా నక్షత్రంలో, అంటే 11-12-1882 న, పుట్టిన సుబ్రహ్మణ్య భారతి అనే మహాకవి చాలా చిన్న తనంలోనే తనకూ కవిత్వానికీ గల చుట్టరికాన్ని గుర్తించాడు. కాని కన్నకొడుకు ఇంగ్లీషు చదువు చదివి, గణితం యంత్రాలకు సంబంధించిన శాస్త్రం నేర్చుకుని, పెద్ద ఉద్యోగం చేసి బోలెడు సంపాదించాలని ఆయన తండ్రి ఆశించాడు!

సుబ్రహ్మణ్యం ముద్దు పేరు 'సుబ్బయ్య.' సుబ్బయ్యకి ఇంగ్లీషంటే మోజు లేదు. గణితమూ, యంత్రాలకు సంబంధించిన శాస్త్రమూ రుచించలేదు. తండ్రి "లెక్కలు

వెయ్యరా'' అంటే చాలు, అతను మనసులో, ''లెక్కలు, చెక్కలు, పక్కలు, సిక్కలు'' అంటూ ప్రాస వచ్చేలా మాటలు పేర్చేవాడు. పద్య పాదంలోని రెండో అక్షరాన్ని ప్రాస అంటారు.

అయిదో యేట సుబ్బయ్య తల్లి చనిపోయింది. తల్లి లేని పిల్లవాడని అందరూ అతన్ని ప్రేమగా చూసేవారు. సుబ్బయ్య పలకా బలపాలతో బడికని బయలుదేరే వాడు. కాని దోవలో వాటిని ఎక్కడో పెట్టేసి తోటల్లో తోపుల్లో ప్రకృతి అందచందాలు చూస్తూ కూర్చునేవాడు.

ఆకాశంలో మేఘాలు పరిగెత్తే ఆ అందం, చెట్లకొమ్మల గుండా ఎండ పడి అవి మెరిసే సొగసు, పక్షుల కలకలారావం, చీకూ చింతా లేకుండా అవి ఆకాశంలో ఎగిరే వైనం, సాయంకాలపు ఎర్రని ఆకాశం - మొదలైనవి చూసి సుబ్బయ్య ఎంత గానో మురిసిపొయ్యేవాడు. తరువాత కాలంలో ఆయన, ''ఎంతెంత సంతోషం, హే భగవాన్'' అని పాడాడు.





తమిళం చదివితే ఉద్యోగం గాని సంపాదన గాని ఉండదని తండ్రి అనేవాడు సుబ్బయ్య మాత్రం తండ్రికి తెలీకుండా ఒక ముసలి పండితుడి వద్దకు వెళ్ళి 'కంబరామాయణం' చదివేవాడు. అంతే కాదు; మిత్రుడు సోమసుందరమూ అతనూ కలిసి గుళ్ళో వాహనాల మండపంలో చాటుగా కూర్చుని తమిళ కావ్యాల చదివి ఆనందించేవారు.

'భారతి' పట్టం

బాల్యంలోనే సుబ్బయ్యకి కవితలు అల్లే శక్తి ఉండేది. అయిదేళ్ళ వయస్సు లోనే ఏవో బుల్లి బుల్లి పాటలు చెప్పాడు. తండ్రికి తెలీకుండా, ఎట్టయపురం రాజుగారి సభకి వెళ్ళి, అక్కడ గొప్ప గొప్ప పండితులు సాహిత్య విషయాలు చర్చిస్తుంటే సుబ్బయ్య ఆ చర్చలు వినేవాడు. కొన్ని సందర్భాలలో వాళ్ళకి తోచని



విషయాన్ని సమయం చూసి చక్కగా చెప్పేవాడు. ఆశ్చర్యంలో మునిగిపోయిన పండితులు అతన్ని మెచ్చుకునేవారు. ఆ చిన్న పిల్లవాడి మేధాసంపత్తికి రాజుగారు ఎంతగానో మురిసిపోయేవారు.

సుబ్బయ్యకు అప్పుడు పదకొండేళ్లు. ఎట్టయపురం రాజుగారి కొలువు కూటంలో విదుర్రై శివజ్ఞాన యోగి అనే తమిళ విద్వాంసుడి అధ్యక్షతను కొమ్ములు తిరిగిన పండితులు సభ చేస్తున్నారు. తండ్రి చిన్నసామి అయ్యరు కూడా ఆ సభలో ఉన్నాడు. ఆ ఊరివాళ్లూ అందులో పాల్గొన్నారు.

ఆ మహా పండితులకు ఎదురుగా బాలుడు సుబ్బయ్య నుంచున్నాడు, నిర్భయంగా.

పండితులు తమిళ ఛందస్సు గురించి ప్రశ్నమీద ప్రశ్న వేస్తున్నారు. పద్య లక్షణం తెలిపే శాస్త్రాన్ని ఛందస్సు అంటారు. సుబ్బయ్య తడుముకోకుండా బదులు చెపుతున్నాడు. యమకం మొదలైన అలంకారాలను వివరించ మన్నారు. అతను అనాయాసంగా వివరించాడు. 'వెణ్బా' అనే నాలుగు పాదాల పద్యంలో చివరి పాదంలోని చివరి మాటలు చెప్పి పద్యమంతా చెప్ప మంటున్నారు. పండితులు ఆశ్చర్యపడేలా, అతను త్వరత్వరగా ఆ పద్యాలు చెపుతున్నాడు. భావం చెప్పి అది వచ్చేలా 'వెణ్బా' పద్యం చెప్ప మంటున్నారు; చెపుతున్నాడు. మొదటి పాదం ఇచ్చి పద్యం పూర్తిగా చెప్ప మంటున్నారు. క్షణాలమీద పద్యం చెపుతున్నాడు సుబ్బయ్య.

పండితుల సంతోషానికి మేర లేదు. "ఇతని నాలుక మీద సరస్వతీ దేవి నాట్యం చేస్తోంది" అన్నాడు ఒక పండితుడు. మరో పండితుడు, "ఇతను గదా సరస్వతి అనుగ్రహం సంపాదించిన వాడు!" అన్నాడు.

"మన సుబ్బయ్య సరస్వతీ దేవి అనుగ్రహం సంపాదించిన వాడు. సరస్వతి అనుగ్రహం సంపాదించిన వాడని అర్థం వచ్చే 'భారతి' అనే పట్టం ఇతనికి ఇస్తున్నాను. ఇకనుంచీ మన సుబ్బయ్య సుబ్రహ్మణ్య భారతి అని పిలవబడతాడు," అని సభకు అధ్యక్షత వహించిన శివజ్ఞాన యోగి ఆ కుర్రవాణ్ణి ఆశీర్వదించాడు. సుబ్బయ్య భారతి అయిన కథ యిది!





సంతోషమూ దుఃఖమూ



భారతికి పధ్నాలుగోయేట పెళ్ళి అయింది. అది ఆ రోజుల్లో ఆచారం. బాల్య వివాహం అన్నమాట! పెళ్ళికూతురు చెల్లమ్మకు ఏడేళ్లు.

పెళ్ళి నాలుగు రోజులపాటు వైభవంగా జరిగింది. ఎట్టయ పురం రాజుగారి అభిమానానికి పాత్రుడైనవాడు గదా మరి! ఆ చుట్టు పక్కల ఉండే జమీందారులు పట్టు వస్త్రాలు, శాలువలు, ముత్యాల హారాలు, ఉంగరాలు - ఎన్నో బహూకరించారు. బంగారు నాదస్వరం వాయించె పద్వాంసుడు రత్నస్వామి నాదస్వరం వాయించాడు. ప్రసిద్ధురాలైన రమణి అమ్మ భరత నాట్యం చేసింది. ఊరేగింపు జర్గింది బాలుడైన భారతి అవిఅన్నిచూసి ఎంతగానో ఆనందించాడు. భార్యమీద ఒక ప్రేమ గీతమూ పాడాడు.

మహా వైభవంగా పెళ్ళి జరిగిన ఆ మరు సంవత్సరమే ఒక విషాద సంఘటన కూడా జరిగింది. తెల్లవాళ్ల కుట్ర వల్ల భారతి తండ్రికి పత్తి మిల్లువల్ల చాలా నష్టం వచ్చింది. అందువల్ల భారతి చదువుకి చాలినంత డబ్బు కూడా లేక పోయింది. అప్పుడు ఎట్టయ పురం రాజుగారి పిన తండ్రికి తనకు సహాయం చెయ్యమంటూ భారతి పద్యాలలో ఒక ఉత్తరం వ్రాశాడు.

భారతి చదువు తిరునల్వేలిలో కొనసాగింది. ఆ యేడు వచ్చిన నష్టాన్ని చూసి సహించలేక తండ్రి కాస్త్రాలన్ను మూశాడు. తల్లేమో లేదు. ఇప్పుడు తండ్రి కూడా లేదు అందువల్ల ఎట్టయ పురం విడిచిపెట్టి భారతి కాశీలో ఉన్న అత్తయ్య కుప్పమ్మ గారి యింటికి వెళ్ళాడు.

కాశీనగరం—గంగానది

కాశీనగరాన్ని చిన్న భారత దేశం అనవచ్చు. దేశంలోని అనేక ప్రాంతాల మనుషుల్ని కాశీలో చూడవచ్చు. భారతదేశపు వైశాల్యాన్ని, వివిధ ప్రాంతాల ప్రజల్ని వాళ్ళ ఆచార వ్యవహారాలను గురించి తెలుసుకోవడానికి ఆ నగరం తోడ్పడుతుంది. ఇక్కడ అత్తయ్య కుప్పమ్మగారి యింట్లో ఉండి, జయనారాయణ వ్యాస్ కళాశాలలో చేరి అలహాబాదు విశ్వవిద్యాలయం వారి ప్రవేశ పరీక్షకు చదివాడు భారతి.

గంగానది ఒడ్డున హనుమాన్ ఘట్టం వద్ద ఒక వైశ్య మఠం ఉంది. ఆ మఠానికి అధికారిగా ఉండేవాడు భారతి అత్తయ్య భర్త.

కాశీకి వచ్చిన కొత్తల్లో, భారతి ప్రతి రోజూ నున్నగా గడ్డం చేసుకుని కళాశాలకు వెళ్ళేవాడు. మీసం ఉండేది కాదు.

ఒక రోజు ఒక స్నేహితుడు, "మీ యింట్లో ఎప్పుడూ ఎవరో ఒకరు మరణిస్తూ వుంటారా యేమిటి?" అని అడిగాడు.

భారతి కది అర్థం కాలేదు. ఇంట్లో ఎవరైనా మరణిస్తే అప్పుడు మీసం తీసి వెయ్యడం అక్కడి ఆచార మని ఆ మిత్రుడు చెప్పాడు.

అదా సంగతి! అని నవ్వాడు భారతి. దక్షిణాదిలో చాలామంది బ్రాహ్మణులకు మీసం వుండదు. తానూ అలాంటి కుటుంబంలో పుట్టినందువల్ల మీసం పెట్టుకో లేదని భారతి అన్నాడు.

ఈ సంఘటన తర్వాత, భారతి మీసం పెంచసాగాడు. చక్కని మీసంతో ఆయన ముఖం గంభీరంగా కనిపించింది.



అంతేకాదు. ఉత్తరాదివారు కట్టుకునేలా ధోవతి, కోటు, వెనక్కి గుడ్డ విడిచిన తలపాగా మొదలైనవి ధరించసాగాడు భారతి. ఆయనలో కొన్ని ఆచారాలు తెరమరుగుకి వెళ్లాయి. కొత్త పద్ధతుల్ని చొరవగా అవలంభించాడు.

కాశీ నగరం భారతి మనస్సుని విశాల పరిచింది. భారతదేశపు బహుముఖమైన సంస్కృతి ఆయన్ని వశం చేసుకుంది. దేశపు ఏకత్వాన్ని అర్థం చేసుకున్నాడు.

> "కాశీ విద్వాంసులు జరిపే చర్యలు
> కంచిలో ప్రతిధ్వనింపగ చేసేము" అనీ,
> "గంగా తీరపు గోధుమ పంటకు
> కావెరి తమలపాకులు మార్చుకునేము" అని

ఆయన తరువాతి కాలంలో పాడిన గేయ చరణాలలో ఆయన కాశీవాసపు ప్రభావం చక్కగా కనిపిస్తోంది

పైగా, తమ దేశాన్ని చూసి భారతీయులు ఎలా గర్వపడాలో ఆ విషయాన్ని తెలియజేస్తూ వ్రాసిన గేయంలో కూడా కాశీ నివాసం, గంగానది గొప్పతనం కనిపిస్తున్నాయి.

> "మహిత హిమవద్గిరి మా గిరియే
> మహి మీద దానిలా వేరొకటి లేదులే
> [illegible] జలాల గంగానది మా నదియే
> ఇచట దానికి సాటి యున్నది లేదులే"

భారతి వేషభాషలలో వచ్చిన మార్పులు ఆయన అత్తయ్య భర్తకు నచ్చలేదు. ఆయన పరమ ఛాందసుడు. భారతి మీసం, క్రాపు, తలపాగా మొదలైన వాటిని చూసి అనాచారం అని అసహ్యించుకున్నాడు. భారతితో మాట్లాడడం, కలిసి



భోజనం చెయ్యడం మానివేశాడు. అయినా మార్గశిర మాసంలో ఒకరోజు ఆయన కూడా భారతిలోని గొప్పతనాన్ని గ్రహించగలిగాడు.

భారతి అత్తయ్య భర్త ప్రతి రోజూ శివపూజ చేసేవాడు. మఠం కనక వందలకొద్ది యాత్రికులు అక్కడికి వచ్చి దైవ దర్శనం చేసుకునేవారు. పూజ బ్రహ్మాండంగా జరిగేది.

మార్గశిర మాసంలో తిరువాదిర్తై ఉత్సవ సందర్భంగా అభిషేకం ముగిసి దీపారాధన మొదలయింది. దీపారాధన పూర్తి కాగానే 'తిరు వెంబావై' అనేపాట



పాడాలి. కాని ఆ పాట పాడే ఆయన ఆ రోజు రాలేదు. "ఏమిటీ పరీక్ష" అని బాధ పడ్డాడు భారతి అత్తయ్య భర్త కృష్ణశివన్. 'తిరువెంబావై' పాడ కుండా పూజ ముగించడం అలవాటుకి విరుద్ధం. ఏం చెయ్యడమా అని మథనపడ్డాడు.

భారతి తిరువెంబావై పాట చక్కగా పాడడం ఆయన అత్తయ్య ఒకసారి విన్నది. అందువల్ల భారతికి పట్టువస్త్రంతో తలపాగా కట్టి, మెడలో రుద్రాక్షమాలలు వేసి, నుదుట విభూతి రేఖలు తీర్చి ఆయన్ని తిరువెంబావై పాడమని చెప్పింది.

భక్తి భరితంగా భారతి పాడడం విని, కృష్ణశివన్ ఆయన్ని కౌగలించుకుని, "నాయనా, యింత చిన్న వయస్సులో నీ కెంత జ్ఞానం అబ్బింది! మేము వట్టి వేషధారులం. నువ్వు నిజమైన భక్తుడివి!" అని ఎంతో మెచ్చుకున్నాడు.

పరీక్షలో విజయం

కళాశాలకు వెళ్ళేటప్పుడు తప్ప మిగిలిన వేళల్లో భారతి గంగానది ఒడ్డున తిరుగుతూ కాలం గడిపేవాడు. చేతిలో ఎప్పుడూ షెల్లీ అనే ఆంగ్లకవి వ్రాసిన



పుస్తకం ఉండేది. గంగానది అందచందాలు అనుభవిస్తూనే కవితలు అల్లేవాడు భారతి. మిత్రులతో కలిసి పడవలో విహార యాత్ర చెయ్యడం ఆయనకి మహా యిష్టం!

అలహాబాదు విశ్వ విద్యాలయం వారి ప్రవేశపరీక్షలో భారతి కృతార్థుడయ్యాడు. సరిగ్గా ఆ సమయానికి ఎట్టయ పురం రాజుగారు కాశీకి వచ్చారు. ఆయన భారతిని తమ ఊరికి పిలుచుకు వెళ్లాడు. అంతే కాదు. ఒక ఉద్యోగం కూడా ఇచ్చాడు. రాజుగారికి వచ్చే పత్రికలన్నీ చదివి, వాటిలోని విషయాలు చెప్పడం భారతి పని!

కాశీలో స్వతంత్రంగా జీవించిన భారతికి రాజుగారి ముందు చేతులు కట్టుకుని నిలబడడం నచ్చలేదు. రాజుగారి సమక్షంలో ఎవ్వరూ ఉత్తరీయం వేసుకో కూడదని ఒక సంప్రదాయం. వీధిలో ఆయన వస్తున్నప్పుడు, అందరూ లేచి చేతులు కట్టుకుని నిలబడాలి. ఇది మరో సంప్రదాయం. ఈ రెండూ భారతికి నచ్చలేదు.

ఒకసారి రాజుగారు వీధిలో వెడుతూవుంటే, భారతి లేచి నిలబడలేదు; కూర్చునే వున్నాడు. అందువల్ల కోటలో కలకలం ఏర్పడింది. భారతి ఉద్యోగం ఊడిపోయింది. క్షమాపణ చెప్పి, మళ్ళీ ఉద్యోగంలో చేరవచ్చునని కొందరు సలహా యిచ్చారు. "ఎట్టయ పురం రాజుగారికి వేపకాయంత భూమి ఉంది. కాని యీ లోకం చాలా పెద్దది. అందులో నాకు చోటుంది." అని ఆ సలహాను ఆయన పెడ చెవిని పెట్టాడు.

మధురలో సేతుపతి ఉన్నత పాఠశాలలోని ప్రధాన తమిళ పండితుడు సెలవు మీద వెళ్ళాడు. ఆ ఖాళీలో భారతి మూడు నెలలపాటు తమిళ పండితుడుగా పని చేశాడు.

ఆ ఉద్యోగం ముగిసిన తర్వాత, మదరాసులో 'సుదేశమిత్తిరన్' (స్వదేశ మిత్రన్) అనే తమిళ దిన పత్రికకు సంపాదకులుగా ఉండిన జి. సుబ్రహ్మణ్య అయ్యరు భారతికి తమ పత్రికలో సహాయ సంపాదకులుగా ఉద్యోగం ఇచ్చారు. అది 1904వ సంవత్సరం. అప్పుడు భారతికి 22 యేళ్ళు. మదరాసు చేరుకున్నాడు.

పత్రికారంగంలో భారతి

అనుభవం బొత్తిగా లేని పని అయినా, అచిరకాలంలోనే భారతి సంపాదకుడి అభిమానం చూరగొని సహాయ సంపాదకుడయ్యాడు. ఆంగ్ల పత్రికలలోని విషయాలను చక్కని తమిళంలో అనువాదం చెయ్యడమే ప్రధానంగా ఆయన పని.

దేశసేవా దృష్టితో శ్రమకోర్చి సుబ్రహ్మణ్య అయ్యరు స్వదేశమిత్రన్ నడిపేవాడు. ఆయన హిందూ అనే ఆంగ్ల దినపత్రికా సంపాదకుడు, స్థాపకుడు కూడా. మాతృభాషలో రాజకీయ విషయాలు చెప్పినప్పుడే, ప్రజలు చైతన్య వంతులవుతారని ఆయన అభిప్రాయం. అందువల్ల ఆయన స్వదేశమిత్రన్‌ని ఆరంభించాడు.

భారత జాతీయ కాంగ్రెసు పార్టీ సంస్థాపకులలో ఒకరు జి. సుబ్రహ్మణ్య అయ్యారు. కాంగ్రెసు మహాసభ మొదటి సమావేశంలో ఆమోదించబడిన మొదటి తీర్మానాన్ని ప్రవేశపెట్టిందీ ఆయనే. ఏటేటా జరిగే కాంగ్రెసు మహాసభలకు ఆయన తప్పకుండా హాజరయ్యేవాడు. అంతేకాదు, తనతోపాటు సహాయ సంపాదకుడైన భారతిని కూడా ఆ సభలకు తీసుకువెళ్ళేవాడు. భారతదేశపు స్వాతంత్ర్యాన్ని ఆశించిన ప్రముఖ నాయకుల్ని కళ్ళారా చూసి, వారి ప్రసంగాలువిన్న భారతి అచిర కాలంలోనే దేశసేవకు నడుము బిగించాడు.

నివేదికత ఆశీస్సు

1905లో కాశీలో కాంగ్రెసు మహాసభలు జరిగాయి. కాశీ వెళ్ళి, తిరుగు ప్రయాణంలో, కలకత్తాలోని డం డం అనే ప్రాంతానికి వెళ్ళాడు భారతి, స్వామి వివేకానందుని శిష్యురాలైన నివేదితాదేవిని చూడడానికి.

అస్వతంత్ర మైన భారతదేశం పునరుజ్జీవనం పొంది స్వతంత్రం కావడానికి సహాయపడిన ప్రముఖుడు వివేకానంద స్వామి. ఆయన శిష్యురాలు నివేదితాదేవి. ఆమె ఐరిష్ స్త్రీ. ఆ రోజుల్లో ఆమె భారతదేశపు స్వాతంత్ర్యానికి పాటుపడే వారిని ఎంతో ఉత్సాహపరిచేది. కలకత్తాలో ప్లేగు అనే భయంకర వ్యాధి ప్రబలి వుండేది. అయినా నిర్భయంగా ఆమె ఆ వ్యాధి తగ్గుదలకు కృషి చేసింది.

భారతిని చూడగానే ఆమెకు మేరలేని సంతోషం కలిగింది. దక్షిణాది నుంచి ఒక యువ దేశ భక్తుడు తనను చూడవచ్చినందుకు ఆమె సంతోషించింది.

మాటల మధ్యలో, ''మీకు పెళ్ళయిందా?'' అని ఆమె భారతిని అడిగింది. పెళ్ళయి ఒక ఆడపిల్ల కూడా ఉందని ఆయన బదులు చెప్పాడు.

''అలా అయితే కాంగ్రెసు మహాసభకు మీ భార్యను ఎందుకు తీసుకు రాలేదు?" అని ప్రశ్నించిది.

''ఇలాంటి రాజకీయ సభలకు భార్యల్ని వెంట బెట్టుకు వచ్చే అలవాటు మాలో లేదు'' అన్నాడు భారతి.

నివేదితాదేవికి కోపం వచ్చింది. మొగం కంద గడ్డ అయింది. ''దేశంలో సగానికి సగం మంది స్త్రీలున్నారు. వాళ్ళకి స్వాతంత్ర్యం లేనప్పుడు,



జి. సుబ్రహ్మణ్య అయ్యరు

మీకు లభించే స్వాతంత్ర్యానికి నిండుదనం ఎలా వస్తుంది? బాబూ! దీన్ని గుర్తుంచుకో! నువ్వు కవివి. తరువాతి కాలంలో పేరు పెంపులు గడిస్తావు. స్త్రీ స్వాతంత్ర్యం కూడా నీ లక్ష్యంగా ఉండనీ'' అని ఆమె ఆశీర్వదించింది. ఆమె మాటలు భారతి మనస్సులో లోతుగా నాటుకున్నాయి.

1908 లోనూ 1909 లోనూ ప్రచురించిన 'స్వదేశ గీతంగళ్', (స్వదేశ గీతాలు) 'జన్మభూమి' అనే జాతీయ గీతాల సంపుటుల్ని నివేదితాదేవికి ఆయన అంకితం చేశాడు.

స్త్రీల కోసం నడపబడిన 'చక్రవర్తిని'అనే తమిళ మాస పత్రికకు భారతి అప్పట్లో సంపాదకుడుగా ఉండేవాడు. స్త్రీల అభ్యుదయం కోసం ఆయన కృషి చేశాడు.

కనువిప్పు కలిగించిన వంగ విభజన

1905లో కర్జన్ అనే బ్రిటిష్ వైస్రాయి మతం ఆధారంగా చేసుకుని పాత వంగ రాష్ట్రాన్ని విభజించాడు. హిందువులూ ముస్లిములూ కలిసి మెలిసి వుండడానికి వీలు లేకుండా 'విభజించి పాలించు' అనే విధానమే యిది! అందు వల్ల దేశం అట్టుడికినట్టు ఉడికి పోయింది.



నివేదితాదేవి

స్వదేశీ ఉద్యమం దేశమంతటా వ్యాపించింది. స్వదేశీ వస్తువుల వాడకం, విదేశీ వస్తువులను బహిష్కరించడం, జాతీయ విద్య అంటూ దేశనాయకులు స్వదేశీ ఉద్యమాన్ని ప్రోత్సహించారు. దక్షిణాదిని కూడా ఈ ఉద్యమం బలపడింది.

'ఇండియా' వారపత్రిక

నేనొక పత్రికా సంపాదకుణ్ణి అనే విషయాన్ని భారతి 'ఇండియా' ద్వారా తెలియజేశాడు. దక్షిణాదిలో మొట్టమొదటిసారిగా రాజకీయ కార్టూనులు (వ్యంగ్య చిత్రాలు) ప్రకటించింది ఇండియా పత్రికే. అవి కూడా ఎలాంటి చిత్రాలనుకున్నారు! పత్రిక మొదటపుట పూర్తిగా కొట్టవచ్చినట్టు కార్టూను ఉండేది. బ్రిటిష్ ప్రభుత్వాన్ని, వాళ్ళకి వంత పాట పాడే కొందరు భారతీయుల్ని పరిహసించే ఆ కార్టూనులు సంచలనం కలిగించాయి.

కేవలం పరిహాసమే కాదు. దేశభక్తికీ, స్వదేశీ ఉద్యమానికే సంబంధించిన కార్టూనులు కుడా వెలువడ్డాయి. ప్రజల హక్కుల్ని గుర్తుచేసే చిత్రాలూ వెలువడ్డాయి.

కార్టూనుల్ని వివరిస్తూ లోపలి పుటలో 'చిత్ర వివరణ' వుండేది.

పత్రికలో మనదేశపు రాజకీయ విషయాలు, విదేశ రాజకీయాలు, సంపాదకీయం సాహిత్య విభాగం, చేతి పనులు వ్యవసాయం మొదలైన వాటికి సంబంధించిన విభాగాలు - ఇలా పెక్కు విషయాలు వుండేవి. 1905 నుంచి రష్యాలో స్వపరిపాలన కోసం సాగిన ఉద్యమాలు, టర్కీలో రాజరికం నిర్మూలన, భారతదేశంలో దేశభక్తుల కార్యకలాపాలు, తూత్తుక్కుడిలో స్వదేశీ నౌకల కంపెనీకి లభించిన ప్రోత్సాహం, విదేశ స్వాతంత్ర్య వీరులైన గరిబాల్డీ, మాజినీ మొదలైనవారి జీవిత చరిత్రలు, మేధావి రూసో వ్రాసిన 'సాంఘిక ఒడంబడిక,' భారతి రచించిన 'జ్ఞానరథం' మొదలైన పెక్కు రచనలు 'ఇండియా'లో వెలువడ్డాయి. అది ఒక సంపూర్ణ పత్రిక!

ఇక అందులోని శైలి ఉద్రేకం కలిగించేలా ఉండేది. పాఠకుల్ని నిరాయుగా కూర్చోబెట్టింది. ఆ పత్రిక. కాలక్షేపం కబుర్లుగా కాకుండా, దేశభక్తిని గురించి దాని ప్రాథమిక సూత్రాలను గురించి పాఠకులు గ్రహించేలా ఆ పత్రిక వివరించింది.

పత్రికకు ప్రచారం బాగా లభించింది. ఆ రోజుల్లో 4,000 ప్రతులు అమ్ముడు పోయిన ఒకే ఒక తమిళ పత్రిక అదే!

దాని చందా వివరాలలో గమనించదగిన అంశాలున్నాయి. ప్రభుత్వంవారికైతే సాలుసరి చందా రూ. 50 లు; జమీందారులకూ ధనికులకూ రూ. 30 లు; ఇతరుల కేమో సంవత్సరపు చందా మూడు రూపాయలే!

ప్రకటనల ద్వారా 'ఇందియా'కి బాగా రాబడి వచ్చేది. ఎంతో ప్రచారం గల ఆ పత్రికలో వారం వారం 16 పుటలుంటే, వాటిలో 4 పుటలు పూర్తిగా ప్రకటనలే.

ఇందియా పత్రిక కార్టూను - మదరాసు నగరవాసులు
'దిగుమతి అయ్యే గుడ్డ' అనే రాక్షసుణ్ణి వధించడం




తిలక్ శిష్యుడు

1907లో సూరత్‌లో కాంగ్రెసు మహాసభలు జరిగాయి. అప్పుడు మొదటిసారిగా భారతి లోకమాన్య బాలగంగాధర తిలక్‌ని చూశాడు. అంతకు మునుపే, తిలక్ సిద్ధాంతాల పట్ల ఆయనకి అభిమానం ఉండేది. "స్వరాజ్యం మన జన్మ హక్కు. దీనికోసం మనం బ్రిటిష్‌వారిని యాచించడమా? మన హక్కుల కోసం మనం శక్తిమంతులమై పోరాటం సాగించాలి" అని ప్రప్రథమంగా చెప్పిన నాయకుడు తిలక్. తిలక్ ప్రదర్శించిన యీ అతివాద ధోరణిని బలపరచని వాళ్ళు కాంగ్రెసులో కొందరున్నారు. వీళ్ళకీ, తిలక్ అనుయాయులకూ మధ్య సూరత్ సభలో ఘర్షణ ఏర్పడి, చివరికి గందరగోళంలో ముగిసింది, ఆ సభ.

సూరత్‌నుంచి తిరిగి వచ్చాడు భారతి. ఆయన తిలక్ సిద్ధాంతాలను నలుగురికీ తెలియజేయడంలో మునిగిపోయాడు. సభలు ఏర్పాటు చేశాడు. 'ఇండియా' పత్రికలో ఘాటుగా వ్రాశాడు. కార్టూనులు వేశాడు.

బాల భారత సంఘం అనే ఒక సంఘం నెలకొల్పాడు. తనవంటి యువకుల్ని చేరదీశాడు. సంఘం తరఫున నగరంలో వాడవాడలా సమావేశాలు ఏర్పాటు చేశాడు.







లాలా లజపతిరాయ్, తిలక్, బిపిన్ చంద్రపాల్

అలాంటి సంఘాలు తెలుగు దేశంలో కూడా ఏర్పడడానికి ఆయన తోడ్పడ్డాడు. 'బాల భారత' లేక 'యంగ్ ఇండియా' అనే ఆంగ్ల పత్రిక వెలువడడానికి కారకుడయ్యాడు. దానికి వృద్ధ నాయకుడు డాక్టర్ నంజుండరావు సహాయపడ్డాడు.

బాల భారత సంఘం తరఫున, అంతకు మునుపు, 1907, మే నెలలో సుప్రసిద్ధ వక్తా తిలక్ అనుయాయుల నాయకుడూ అయిన బిపిన్ చంద్రపాల్‌ని మద్రాసుకి రప్పించి, ఆయన చేత ఉపన్యాసాలు ఇప్పించాడు. తిరువల్లిక్కేణి సముద్ర తీరాన (బీచి) పాల్ చేసిన ప్రసంగాలు దక్షిణ భారతంలో కనువిప్పు కలిగించాయి.

THE BALA BHARATA.
A MONTHLY ORGAN OF INDIAN NATIONAL REGENERATION.
ANNUAL SUBSCRIPTION Re. 1 [illegible] ONLY.

THE "BALA BHARATA" OFFICE, [illegible], MADRAS.

Date 27th May, 1908

To

Srimân. B. G. Tilak.
Poona.

Dear Guruji,

I have received a letter from [illegible] asking me to [illegible] a [illegible] class in Madras under the [illegible] of the [illegible]. [illegible] we have already opened a [illegible] class. I hope it will be fairly well-attended in course of time. I shall report its progress, later on.

We have decided to [illegible] a [illegible] Provincial Conference in Madras [illegible] on the [illegible]. What about the Calcutta Congress? What has become of the next Congress? [illegible] Committee! [illegible] of our Nationalist Committee [illegible] Secretary Mr. [illegible]. Please let me know [illegible] to correspond [illegible] about the [illegible]

Yours [illegible]
Subramania Bharati

1908 లో భారతి తిలక్‌కి వ్రాసిన లేఖ

ఇలా మదరాసు రాష్ట్రంలో తిలక్ పార్టీవారి అతివాద ధోరణికి బాగా ప్రోత్సాహం లభించిందిది.

1908, మార్చిలో 'స్వరాజ్య దినం' దేశ మంతటా కొనియాడ బడింది. మదరాసులో తిరువల్లి క్కేణి బీచిలో భారతి ఒక గొప్ప సమావేశం ఏర్పాటుచేశాడు. ఆ సమావేశాన్ని పోలీసులు సాగనివ్వరనే భయం లేకపోలేదు. ఒక పెద్ద ఊరేగింపుకి నాయకత్వం వహించి బీచికి వచ్చాడు భారతి. అయన్ని ఏం చెయ్యడానికి పోలీసులు సాహసించలేదు.

ఈ స్వరాజ్య దినాన్ని తూతుక్కుడిలో వ.ఉ. చిదంబరం పిళ్లై, తిరునెల్వేలిలో సుబ్రహ్మణ్య శివా జరపడానికి తగిన యేర్పాట్లు చేశారు. కాని అధికారులు ఆ సమావేశాలని సాగనివ్వ లేదు. పైగా వాళ్లిద్దర్నీ ఖైదు చేశారు. కోపోద్రిక్తులైన ప్రజలు ఆందోళన లేవదీశారు. వించ్ అనే కలెక్టరు చిదంబరం పిళ్లైని, సుబ్రహ్మణ్య శివాని నోటికి వచ్చినట్లు దూషించాడు. స్వరాజ్య వాంఛ ప్రజల్లో కలగడానికి మీరెలా సాహసించారు ? తెల్ల వారు పరిపాలించే చోట మీరు పరిపాలించడమా ? ఆ అర్హత మీ కున్నదా ? ఓడలు నడుపుతున్నారు; మా వర్తకానికి అడ్డు తగులుతున్నారు - అని అతను కఠినంగా మాట్లాడాడు. అందుకు చిదంబరమూ, శివా - ఇద్దరూ తగిన సమాధానం చెప్పారు.

ఈ సంభాషణను భారతి రెండు గేయాలలో చక్కగా తెలియజేశాడు.

"దేశ మంతటా స్వాతంత్ర్య వాంఛ
 రెట్టించావు - నిప్పు ముట్టించావు.
నిన్ను లొంగదీసుకు చెరసాలలో
 నిలిపేను - శక్తి తెలిపేను."

అని బెదిరించాడు కలెక్టరు వించ్.



సుబ్రహ్మణ్య శివా

"సొంత దేశంలో పరులకు బానిసలమై
  బ్రతకబోము - ఇక భయపడబోము
ఏ దేశంలోనైనా ఈ అన్యాయాలు
  సాగేనా ? - దైవం సహించేనా ?"

అని బదులు చెప్పారు ఆ దేశభక్తులు. పెద్ద గేయం. మరికొన్ని చరణాలున్నాయి.

జాతి మతాలు నిరసించేము

రాజకీయంగా ప్రతి పక్షంలో ఉన్నవారు కూడా భారతి జాతీయ గీతాలు విని ద్రవించిపోయారు.

దేశంలో బంకించంద్ర చటర్జీ వ్రాసిన 'వందే మాతరం' తప్ప జాతీయ గీతాలు ఎక్కువగా లేని రోజు లవి! తమిళంలో ఈ లోటుని తీర్చాలని జాతీయ గీతాలు వ్రాసి పంపమని భారతి ఒక ప్రకటన చేశాడు కూడా. ఆయనే వందేమాతరం గీతాన్ని చక్కని తమిళంలోకి అనువాదించాడు. ఇతరులెవ్వరూ జాతీయ గీతాలు వ్రాయడానికి ముందుకు రాలేదు. కాగా ఆయనే మరికొన్ని జాతీయ గీతాలు వ్రాసి ఆ లోటుని తీర్చాడు. దేశభక్తి అంటే యేమిటో తెలియజేసే ఆ గీతాలలో చక్కని భావాలు అందాలు దిద్దుకున్నాయి.



వ.ఉ. చిదంబరం పిళ్లై

"వందే మాతరమని పలికేము - మన
  మంతా మన తల్లిని కొలిచేము" అనీ
"జాతిమతాలు నిరసించేము
  ఉత్తమ జన్ములమని తలచేము
వేద విదువైనా ఒకటే
  మరి వేరెవరైనా ఒకటే"

అని సమత్వం బోధించాడు.

భారతదేశంలో జన్మించడమే ఉన్నత జన్మం. ఇక్కడ పుట్టిన వాళ్లలో హెచ్చు తగ్గులు లేవన్నాడు.

భారతదేశపు సౌభాగ్యాన్ని గుర్తు చేస్తూ


''బంగారు కాంతుల భారతదేశం మాదే
ప్రస్తుతింతము దీన్ని, సాటి మన కెవరు ?''

మనం గర్వపడేలా భారతి పేర్కొన్నాడు.

ఈ దేశంలో మనకున్న హక్కుని ఎలా తెలియజేశాడో తెలుసునా?

''నా తలిదండ్రులు నవ్వుతు పాడుతు
నివసించిరి యీ దేశంలో
వారి పూర్వులు తరతరాలుగ
నివసించిరి యీ దేశంలో''

వేలకొద్ది సంవత్సరాలుగా మనవాళ్ళు నివసించిన మన దేశం మనది కాక మరెవరి దవుతుంది? నిన్న వచ్చిన పరాయివారు యిక్కడ రాజ్యం చెయ్యడం న్యాయమా ?


வந்தே மாதரம்.

ஸ்வதேச கீதங்கள்

ஸ்ரீ. சுப்பிரமணிய பாரதியார்,

சென்னப்பட்டணம்.

1907.

వి. కృష్ణస్వామి అయ్యరు సహాయంతో వెలువడిన భారతి గీతాల చిన్న పుస్తకం పై అట్ట.

స్వాతంత్ర్యం కోరడం దోషంకాదు అంతే కాక స్వాతంత్ర్యం కోరేవారికి ఇతర లక్ష్యాలు వుండవు - అని కపట స్వాతంత్ర్యం అనుభవించేవారిని తూర్పార పట్టాడు.

భారతిది కంచు కంఠం. పాడేటప్పుడు, భావానికి అనుగుణంగా పాట పాడేవాడు. అందువల్ల వినేవాళ్ళు మైమరచి వినేవాళ్ళు. రాజకీయ విషయాలలో భారతికి భిన్నంగా ఉండిన వి. కృష్ణస్వామి అయ్యరు భారతి

జాతీయ గీతాలు ఆయనే పాడగా విని పరవశించి పోయారు. ఆ గీతాలను ఒక చిన్న పుస్తకంగా మొట్ట మొదట అచ్చు వేయించింది ఆయనే. ఆ పుస్తకాన్ని పాఠశాలలకు ఉచితంగా పంపి, కృష్ణస్వామి అయ్యరు వాటిని విద్యార్థులచేత పాడించారు.

క్లిష్ట పరిస్థితి

భారతి జీవితంలో 1908వ సంవత్సరం చాలా ముఖ్య మయింది. ఆ యేడు 'స్వదేశ గీతంగళ్' అనే ఆయన మొదటి కవితా సంపుటి వెలువడింది. దానికి మంచి ఆదరణ లభించింది.

రాజకీయంగా కూడా ఆ యేడు ముఖ్యమయింది. తిలక్ పార్టీ వారి ప్రచారం వల్ల, భయం తొలగి కళ్లు తెరచిన భారతీయుల్ని చూసి బ్రిటిష్ పాలకులు తిలక్‌పార్టీ నాయకుల్ని చెరసాలలో బంధించసాగారు. తిలక్‌ని దేశంనుండి బహిష్కరించి, బర్మాలోని మాండలే జైలులో ఉంచారు. లజపతిరాయ్ భారతదేశం విడిచిపెట్టి అమెరికా వెళ్ళాడు. శివా, చిదంబరం పిళ్లైలు జైల్లో నానా బాధలు అనుభవించారు. గౌరవ పాత్రుడూ, పత్రికా సంపాదకుడూ అయిన జి. సుబ్రహ్మణ్య అయ్యరుని ఖైదు చేశారు. తిలక్ సిద్ధాంతాలకు ప్రోత్సాహమిచ్చిన పత్రికల మీద 'రాజద్రోహం' అనే నేరం మోపారు.

భారతి సంపాదకత్వంలో నడుస్తున్న 'ఇండియా' పత్రిక మీద కూడా చర్య తీసుకున్నారు. ఆ పత్రికలో వెలువడిన 8 రాజకీయ వార్తలు, ఒక భారతి గేయాన్ని పురస్కరించుకుని పత్రికకు చట్టరీత్యా సంపాదకుడైన యం. శ్రీనివాసన్ మీద రాజ ద్రోహ నేరం మోపి, ఆయన్ని ఖైదు చేశారు.

అసలు సంపాదకుణ్ణి ఖైదు చేసే ఉత్తరువుతో ఒక పోలీసు 'ఇండియా' పత్రికా కార్యాలయానికి వచ్చాడు. అది సాయం సమయం. ఆ రోజు పనులు ముగించు మని భారతి యింటికి వెళ్ళాలని మేడమెట్లు దిగుతున్నాడు. ఖైదు ఉత్తరువుని పోలీసు ఆయనకి చూపించాడు. అందులో ఆయన పేరు లేదు అసలు.సంపాదకుడి పేరు ఉంది.

"ఇది నాకు సంబంధించింది కాదు" అని భారతి వెళ్ళిపోయాడు. అసలు సంపాదకుడికి ఖైదు పుత్తరువు వచ్చినట్లే, తనకూ వస్తుందని అయనకి తెలుసు. 'ఇండియా' పత్రికలో అయన వ్రాసే విషయాలే గదా బ్రిటిష్‌వారికి కోపం తెప్పించాయి!

'ఇండియా'లో అచ్చయిన భారతి గేయం ఒకటి రాజద్రోహ నేరానికి పాల్పడిందని తెలుసుకున్నాం గదా! ఆ గేయం ఏమిటో తెలుసా ?

"ఎన్నడు తీరు మా స్వాతంత్ర్య దాహం ?
ఎన్నడు తీరు మా అడియరి మోహం ?
ఎన్నడు మా తల్లి చేతి సంకెలలూడిపోవు ?
ఎన్నడు మా యిక్కట్టు లన్నీ తీరిపోవు ?

అని మొదలవుతుంది ఆ గేయం.


మిత్రులతో భారతి సంప్రతించాడు. అయన అనవసరంగా ఖైదు కావడంవల్ల లాభం లేదు; అందుకు బదులుగా, ఖైదు కాకుండా తప్పించుకుని సురక్షిత ప్రదేశానికి వెళ్ళి,అక్కడినుంచి 'ఇండియా' పత్రికను నడపడం మంచిదని మిత్రులు సలహా యిచ్చారు. అయితే అలాంటి సురక్షిత ప్రదేశం ఏది ? ఆ రోజుల్లో ఫ్రెంచివాళ్ళ పరిపాలనలో ఉండిన పుదుచ్చేరియే (పాండిచ్చేరి) అలాంటి ప్రదేశమని వాళ్ళు నిర్ణయించారు.

భారతికి మదరాసు విడిచిపెట్టి వెళ్ళాలని లేదు. అయినా మిత్రుల సలహా ప్రకారం అయన ముక్కూ మొహం తెలీని పుదుచ్చేరికి వెళ్ళడానికి ఒప్పుకున్నాడు. ఎగ్మూరు స్టేషన్లో రైలెక్కితే పోలీసులు చూస్తారని, చిన్న స్టేషను అయిన సైదాపేటలో రైలు ఎక్కి పుదుచ్చేరి వెళ్ళాడు భారతి.

పుదుచ్చేరిలో 'ఇందియా'

పుదుచ్చేరికి వెళ్ళిన కొత్తల్లో స్నేహితులెవరూ లేకపోవడంవల్ల భారతి చాలా యిబ్బందులు పడ్డాడు. ఆ తర్వాతనే కువళైకణ్ణన్, సుందరేశయ్యర్ అనే యిద్దరు మిత్రరత్నాలు లభించారు. వాళ్ళు భారతి నివసించేందుకు మంచి యిల్లు వెదికి పెట్టారు. భారతి పుదుచ్చేరిలో ఉన్న పది సంవత్సరాలూ ఈ యిద్దరు ప్రాణ స్నేహితులుగా ఉండి ఆయనకి పలు విధాల సహాయపడ్డారు.

భారతి చివరి రోజుల్లో, 1921లో, ఆయన తిరువల్లిక్కేణి గుడి యేనుగువల్ల దెబ్బ తిన్నప్పుడు, మిగిలిన వారంతా ఏం చెయ్యాలో తోచక చేతులు పిసుక్కుంటున్నప్పుడు, ముందు వెనకలు చూడకుండా ఒకే గంతులో భారతిని సమీపించి, ఆయన్ని బయటికి తీసుకువచ్చిన వీరుడు కువళైకణ్ణన్ భారతి ప్రియ శిష్యుడుగా ఆయన ప్రసిద్ధి వహించాడు.



కువళైకణ్ణన్

భారతి పుదుచ్చేరికి వచ్చిన కొన్ని వారాలకల్లా మదరాసులోని ఆయన మిత్రుడు మండయం శ్రీనివాసాచార్య 'ఇందియా' పత్రిక పుదుచ్చేరినుంచి వెలువడేందుకు కావలసిన యేర్పాట్లు చేశాడు.

'ఇండియా' అచ్చయ్యే ముద్రణ యంత్రాన్ని పుదుచ్చేరిలో ఉన్న ఒకరికి అమ్మినట్లుగా నటించి, ప్రెస్సుని పుదుచ్చేరికి తీసుకువచ్చారు.

కొన్ని వారాలపాటు వెలువడకుండా వుండిన 'ఇండియా' పుదుచ్చేరి నుంచి కొత్త మెరుగులు దిద్దుకుని మళ్ళీ వెలువడ సాగింది. మునపటిలా, పత్రికలో ముందు పుటలో రాజకీయ వ్యంగ్య చిత్రమూ, లోపలి పుటల్లో ఎన్నో రాజకీయ విషయాలూ ఉండేవి. పుదుచ్చేరి ఫ్రెంచివారి పాలనలో ఉన్నందువల్ల, బ్రిటిష్ వారిని గురించి యింకా ఘాటుగా వ్రాయడానికి వీలయింది.

పుదుచ్చేరి నుంచి బ్రిటిష్ వారి ఇండియాలో ఉన్న చందాదారులకు 'ఇండియా' పోస్టుద్వారా వెళ్ళేది. అలాగే బ్రిటిష ఇండియాలో ఉన్న చందాదారులు కూడా పుదుచ్చేరి నుంచి వెలువడే 'ఇండియా'లో ప్రకటనలుచేయ సాగారు.

'ఇండియా' పుదుచ్చేరిలో ఉన్న రోజుల్లో అరవింద ఘోషు అలీపూరు కేసునుంచి విముక్తుడయ్యాడు. దాన్ని సమర్థిస్తూ అరవిందులనే చంద్రుణ్ణి మింగడానికి వచ్చిన పాము (రాహువు) తొలగిపోయినట్లుగా భారతి ఒక కార్టూను ప్రకటించాడు.

1909లో అరవిందులు చెరసాల నుంచి విడుదల అయినప్పుడు 'ఇండియా' పత్రికలో వెలువడిన కార్టూను.

గాంది గోవు

దక్షిణాఫ్రికాలో, ఫిజ్‌లో ఇంకా యితర దేశాలలో భారతీయులు పడ్డ కష్టాలు భారతిని ద్రవింప జేశాయి. ఆ దేశాల అభివృద్ధికోసం పాటుపడిన భారతీయులు గౌరవ విహీనులై, తగినంత రాబడి లేకుండా కష్టపడడాన్ని ఆయన పెక్కు వ్యాసాలలో తెలియ జేశాడు.

ఆ రోజుల్లో దక్షిణాఫ్రికా భారతీయులకోసం బారిష్టర్ యం.కె. గాంధి (మహాత్మా గాంధి) అనే యువకుడు సత్యం, అహింస ధర్మం వీటిని ఆధారంగా చేసుకుని పోరాడడాన్ని ప్రశంసిస్తూ భారతి వ్రాశాడు.

'ఇండియా' పత్రిక నుంచి మరి రెండు కార్టూన్లు కుడివైపు ఉన్న కార్టూను (నక్క కాకి) మింటో మార్లీ సంస్కరణలకు సంబంధించింది. కర్జన్ నక్క మార్లీ కాకిని చూసి, "పాట పాడవూ" అంటోంది. ఎడమవైపు ఉన్న కార్టూనులో అణచి వేసే చట్టాల కింద పలువురు జాతీయ నాయకులు ఖైదు కావడం చిత్రించబడింది.





దక్షిణాఫ్రికా భారతీయులు పోరాటానికి నిధి సేకరించి పంపారు. బారిష్టర్ గాంధిగారి 'సత్యాగ్రహం' అనే పోరాట విధానం భారతిని బాగా ఆకర్షించింది.

1909లో బారిష్టర్ గాంధి దక్షిణాఫ్రికా భారతీయుల తరపున లండన్ వెళ్ళాడు అక్కడ బ్రిటిష్ అధికారులకు భారతీయుల యిబ్బందులు తెలియజేశాడు. దక్షిణాఫ్రికాకి తనక తిరిగి వెడితే తనను ఖైదు చేస్తారని తెలిసి కూడా ఆయన దక్షిణాఫ్రికాకి వెళ్ళాడు. అక్కడి తెల్లదొరతనం ఆయన్ని ఖైదు చేసి కారాగృహంలో బంధించింది.

ఈ విషయాన్ని ఒక కార్టూను ద్వారా తెలియజేశాడు భారతి. గాంధీని ఒక ఆవుగాను, ఆయన్ని ఖైదు చేసిన తెల్ల దొరతనాన్ని ఆవు మీదికి దూకుతున్న పులిగానూ చిత్రించాడు.

ఆ చిత్రానికి ఆయన యిచ్చిన వివరణ రుచికరమయింది. చిత్ర వివరణ యిలా సాగింది.

"పూర్వకాలంలో జరిగినట్టుగా హిందువుల పురాణాలు చెపుతున్న సంగతి చాలామందికి తెలిసివుండవచ్చు. ఒక అడవిలో ఒక ఆవు పులివాత పడింది. ఆ ఆవు తన దూడకు పాలివ్వకుండా వచ్చింది. అందువల్ల ఆవు పులిని చూసి, 'ప్రభూ! ఆవాళ నా ధర్మం నెరవేర్చకుండా వచ్చాను. నా దూడకు పాలివ్వలేదు. తనక నేనిప్పుడే వెళ్ళి, పాలిచ్చి, తిరిగి వస్తాను. అప్పుడు తమరు నన్ను ఆహారంగా స్వీకరించండి." అని చెప్పింది.

పులి చాలాసేపు ఆలోచించింది. ఆవు సత్యదీక్షను పరీక్షించాలని, "నీ పని పూర్తి కాగానే తిరిగి రావా"అని చెప్పి ఆవుని పంపించింది.

"ఆ తర్వాత ఆవు తన దూడకు పాలిచ్చి, దాన్ని తన స్నేహితురాలికి ఒప్పజెప్పి, పులివద్దకు వచ్చి, 'నా ధర్మాన్ని పూర్తిచేసుకు రమ్మని అనుజ్ఞ యిచ్చి నందుకు నీకు అనేక నమస్కారాలు. నన్ను తిను.' అంది.

"ఇది చూసిన పులి ఆశ్చర్యపడి, 'అమ్మా! సత్య దేవతా! నిన్ను తిని నేను ఏ నరకానికని పోను! నే నింతవరకూ చేసింది చాలు.' అని చెప్పి పస్తులుండి ప్రాణాలు విడిచింది.

"ఈ అవులా ప్రవర్తించిన మన గాంధీ ప్రభువుని దక్షిణాఫ్రికా పులులు ఏం చేస్తున్నాయో చూశారా ? ఏమీ తెలియని పులి సైతం భారతదేశంలోని దయాప్రవాహన్ని ఆపలేకపోయింది. కాని దక్షిణాఫ్రికాలో మానవ రూపం ధరించిన పులికంటె కూడా (తమకు సహాయం చేసిన) భారతీయులపట్ల క్రూరంగా ప్రవర్తించే నాగరికులైన ఆంగ్లేయుల్ని ఈ కలికాలంలో చూడవచ్చు."

1905కి పూర్వమే గాంధీకి అహింసలోనూ శాంతియుతమైన పోరాటంలోనూ నమ్మకం ఉండేది. తీవ్రవాదులైన కొంతమంది దేశభక్తులు బాంబులు వెయ్యడం వల్లనూ, ఆంగ్లేయుల్ని కాల్చి చంపడం వల్లనూ దేశానికి స్వాతంత్ర్యం లభిస్తుందని నమ్మిన రోజుల్లో, ఈ పనులు భారతీయ సంస్కృతికి తగినవి కావని భారతి ఖండించాడు.

గాంధీ గోవు—గాంధీ జరిపిన దక్షిణాఫ్రికా పోరాటాన్ని చిత్రించే కార్టూను
(ఇండియా, 18-12-1909)



మదరాసులో తయారైన విమానం

ఇలా ఉండగా, మదరాసులో డాంజలీస్ అనే ఫ్రాంసు దేశీయుడు స్వయంగా ఒక విమానం రూపొందించాడు. పల్లావరంలో ప్రయోగం జరిపాడు. తర్వాత మదరాసు నగరంలోని ఐలండు గ్రౌండ్సు అనే మైదానంలో గవర్నరు సమక్షంలో పురజనులకు విమానం ఎగురుతూ వెళ్ళడాన్ని ప్రదర్శించాడు.


అమెరికాలోని రైట్ సోదరులు ప్రపంచపు మొదటి విమానాన్ని నిర్మించిన మూడున్నర సంవత్సరాలలోగా ఈ మదరాసు విమానం నిర్మించబడింది. ఫ్లీరియో అనే ఫ్రాంసు దేశీయుడు స్వయంగా ఒక విమానం నిర్మించి ఇంగ్లీష్ కాలవ మీద ఎగిరేలా చేశాడు. దీనివల్ల ప్రభావితుడైన మదరాసులోని ఫ్రాంసు దేశీయుడు డాంజలీస్ కూడా విమాన నిర్మాణంలో విజయం సాధించాడు. మదరాసు పత్రికలలో ఆ విషయమూ, విమానం బొమ్మా వెలువడ్డాయి.

ఈ విషయాన్నీ విమానం బొమ్మనూ తన ఇండియా పత్రికలో ప్రకటించాడు భారతి. విమానం నిర్మించే విధానం తెలియజేసిన వాడు ఫ్రాంసు దేశీయుడే అయినప్పటికీ, దాన్ని సింప్సన్ కంపెనీ కర్మాగారంలో నిర్మించినవారు తమిళ కార్మికులేనని ఆయన గర్వంగా చెప్పుకున్నాడు.

కావ్య సంపద

బ్రిటిష్ ఇండియలోని పాఠకుల్నీ ప్రకటనదారుల్నీ నమ్మి భారతి ఇందియా పత్రిక నడపసాగాడు. అది దినదినాభివృద్ధి చెందింది. ఆ అభివృద్ధిని చూసి మదరాసులో ఉన్న బ్రిటిష్ అధికారులు కంటగించుకున్నారు. అందువల్ల ఇందియా పత్రిక భారతి సంపాదకత్వంలో వెలువడుతున్న 'కర్మయోగి', 'విజయం', 'సూర్యో

పుదుచ్చేరిలో తొలిరోజుల్లో భారతి నివసించిన యిల్లు



దయం' మొదలైన పత్రికలూ పుదుచ్చేరినుంచి బ్రిటిష్ ఇండియాలోకి రావడాన్ని నిషేధించారు. పోస్టుద్వారా మదరాసుకి వచ్చే యీ పత్రికల ప్రతుల్ని పోలీసులు స్వాధీనం చేసుకుని తగల బెట్టసాగారు. వేరే దోవ లేకపోవడంవల్ల 1910 మార్చిలో ఈ పత్రికలన్నీ ఆగిపోయాయి.

భారతికేమో చాలా వ్రాయాలని గంపెడాశ కాని ఆ రచనల్ని ప్రచురించే పత్రిక లేదు. అందువల్ల ఆయన కవితలు వ్రాయడంలో మునిగిపోయాడు.

1912లో భారతి మూడు దీర్ఘకవితలూ ఒక అనువాదమూ చేశాడు. అవి అన్నీ అమూల్య రత్నాలుగా వెలుగొందుతున్నాయి. 'పాంచాలి శపథం' అనే చిన్న కావ్యం, 'కుయిల్ పాట్టు' అనే కల్పనా కావ్యం 'కణ్ణన్ పాట్టు' అనే భక్తిరస కావ్యం, భగవద్గీతకు తమిళు సేత - ఇలా ఈ నాలుగు అద్భుత కావ్యాలను ఒకే సంవత్స రంలో ముగించాడు.

అయితే ఆ రచనల్ని ప్రచురించేవారు లేరు!


పాంచాలి శపథం (పాంచాలి ప్రతిజ్ఞ)

తన రచనలన్నిటిలోనూ పాంచాలి శపథాన్ని ఉత్తమ రచనగా భారతి భావించాడు. అందులో ద్రౌపది కథ చెప్పబడింది. కాని ప్రతి పంక్తిలోనూ భారతి దేశభక్తి, మంచి పరిపాలనకు ఉండవలసిన లక్షణా లు, ప్రజల విజయం, అన్యా యాన్ని ఎదిరించి నిలబడేందుకు పురిగొల్పే ధైర్యోక్తులు, చలించని దైవభక్తి మొదలైనవి చోటుచేసుకున్నాయి.

పాంచలి శపథం సులభమైన శైలిలో, అందరూ చదివి ఆనందించగల ఛందస్సులో సాగింది. పీఠికలో భారతి ఇలా అన్నాడు

"సులభమైన శైలిలో, సులభమైన మాటలలో సులభంగా అర్థమయ్యే ఛందస్సులో, సామాన్యులకి నచ్చే పద్ధతిలో ప్రస్తుతం కావ్యం వ్రాసే వ్యక్తి మన మాతృభాషకు కొత్త జీవం పోసిన వాడవుతాడు."

తమిళ భాషకు చక్కని కొత్త కావ్యం ప్రసాదించడంతోపాటు, స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించేందుకు తోడ్పడే రచనగా కూడా ఆయన ఆ కావ్యం తీర్చిదిద్దాడు.



భారతి వ్రాత ప్రతి (1)

అల్పులవల్ల హాని పొందిన పాంచాలి యీ కావ్యంలో బానిసత్వంతో క్రుంగే భారతమాతలా కనిపిస్తుంది. హానిని నివారించలేని వారిని ''ఆడవాళ్ళ''నీ, కౌరవులు పాంచాలిని సభలోకి తీసుకువచ్చినప్పుడు మూగనోము పట్టికూర్చున్న ముసలి వాళ్ళని "దయ్యం దొరతనం చేస్తే పీనుగులు తినే శాస్త్రాలు'' అనీ కవి తూర్పార పట్టాడు.

దేశ ప్రజల హక్కుల్ని గ్రహించలేని రాజుల్ని ఆయన విమర్శించడం గమనించదగింది. ధర్మరాజు దేశాన్ని పణంగా పెట్టి కోల్పోవడాన్ని భారతి యిలా వివరించారు.

తనలా దేశప్రజ లందరు

భారతి వ్రాత ప్రతి (2)

మనుష్యులని భావించాడు;
మనుజ లోకం గొర్రెమందగా
జననాథుడు ఊహించెను.
అంతే కాదు. ఇంకా ఇలా అన్నాడు :
గుడి పూజారి దేవతా విగ్రహం
గొని పోయి అమ్మినట్లు,
కావలిగా వాకిట నిలిచినవాడు
పందెంలో ఇంటిని కోల్పోయినట్లు,
అంతు లేనివి ధర్మాలు
అవి నేర్చిన ధర్మరాజు
పణంగా పెట్టి దేశం కోల్పోయెను;
చిఛ్ఛి—అల్పునిలా ప్రవర్తించాడు.

"చీచ్చీ" అనే మాటలో ఎంత కోపం, ద్వేషం ఉన్నాయని!

ఏది వ్రాసినా, చదువరులకు ఒక కొత్త నమ్మకం కలిగేలా వ్రాయడం భారతిలో కనిపించే ప్రత్యేకతలలో ఒకటి. ఎంత కష్ట సమయంలోనూ మనస్సు వికలమయ్యేలా ఆయన ముగించడు. పాంచాలి శపథంలో ధర్మరాజు అన్నిటినీ చివరికి పాంచాలిని కూడా - కోల్పోయిన సమయంలో కూడా అర్జునుడి నోటవెంట వచ్చిన మాటలు చదవండి.

"ధర్మం జూదం నోట చిక్కింది
ధర్మం మళ్ళీ గెలుస్తుంది; మనద్వారా
ఈ మర్మం గ్రహిస్తుంది లోకం.
పట్టుపట్టి విధి యిలా చేసింది.
మన ధర్మం మనం చేద్దాము
శాంతించి వుందాము; కాలం మారుతుంది
ధర్మమప్పుడు గెలవడం చూద్దాము
ధనుస్సుంది—గాండీవం దాని పేరు."

"కుయిల్ పాట్టు" (కోయిల పాట)

కల్పనలు ప్రధానంగా కలదీ నవ్వు పుట్టించేదీ అయిన కొత్త కవిత కోయిల పాట. అడ కోయిల ఒక కోతితోనూ ఒక గిత్తతోనూ మార్చిమార్చి ప్రేమను గురించి మాట్లాడడం చదవను చదవను పొట్ట చెక్కలయ్యేలా నవ్వు వస్తుంది.

"ప్రేమ ప్రేమ ప్రేమ
ప్రేమ నశిస్తే
ప్రేమ నశిస్తే
మరణం మరణం మరణం"

అని కవితో ప్రేమను గురించి మాట్లాడిన ఆ జిత్తులమారి కోయిల కోతివద్ద ప్రేమను గురించి మాట్లాడుతూ మనుష్యుల్ని పరిహసిస్తూను కోతిని పొగడుతూను మాట్లాడుతుంది. ఇక చదవండి.

"అయినంతవరకూ వాళ్ళు ప్రయత్నించినా
పట్టులాంటి జుట్టులేని చోటను
గుడ్డలెన్నో కప్పి ముందుకు వచ్చినా
మీసాలు గడ్డాలు ఎంతగా పెంచినా

వానర ముఖంలా తీర్చిదిద్దుకున్నా
గంతులు వేసి, అందంలో మాకుసాటి రాగలరా ?
తాగి చిందులు తొక్కినా, గోపురం ఎక్కలేక
నిచ్చెన వేసుకు ఎక్కినా, మరేం చేసినా
బిరబిరమంటూ ఎగబ్రాకడంలో
వానరులవుతారా ? ఎలా తెద్దాం తోకను ?

ప్రకృతి వర్ణనలు చేయడంలో భారతి సాటిలేనివాడని యీ గీతంవల్ల తెలుస్తుంది.

భారతి 'కోయిల పాట'ను ఈ తోటలోనే వ్రాశారు



"కణ్ణన్ పాట్టు" (కన్నయ్య పాట)

భారతదేశీయుల యిష్టదైవం కృష్ణుడని భారతి అభిప్రాయం.

కృష్ణుణ్ణి అందరూ పాటలతో స్తుతించేందుకు వీలుగా ఆయన రచించిన కావ్యం లేక కావ్యసంపుటయే "కణ్ణన్ పాట్టు".

కణ్ణన్ పాట్టు అనే ఈ కావ్య సంపుటిలో, కృష్ణుణ్ణి జీవితాన్ని వికసింపజేసే శిశువుగా, కష్టాలు తొలగించే మహారాజుగా, యుద్ధంలో విరోధుల్ని హతమార్చే మహా వీరుడిగా, యుద్ధభూమిలో చిత్త చాపల్యాన్ని తొలగించే జ్ఞానిగా - ఇలా వర్ణించడంతో పాటు భారతి కృష్ణుణ్ణి స్నేహితుడిగా, శిష్యుడిగా, ప్రియుడిగా, ప్రేయసిగా కూడా వర్ణించాడు.

భగవంతుణ్ణి పురుషుడిగాను పాడేవారిని స్త్రీలుగాను భావించి రచనచేసే సంప్రదాయం మన దేశంలో ఉంది. దీన్ని 'నాయక నాయిక భావం' అంటారు. ఈ పాత సంప్రదాయాన్ని కాదని, కృష్ణుణి ప్రేయసిగా భావించి, రచన చేసి, ఒక కొత్తదనం ప్రవేశపెట్టాడు భారతి.

భారతి వర్ణించిన కృష్ణుడు ఒక జీవ చిత్రం.

'చిలిపి చేష్టల చిన్నవాడు—కన్నయ్య
చెలుల కెంతో యిబ్బంది కలిగించేను'.

అని పాడేటప్పుడూ,

'చిన్నారి చిట్టి చిలకా—కన్నమ్మా
భాగ్యాల రాసివే.'

అని పాడేప్పుడూ, కృష్ణుడు మన కళ్ళముందు కనిపిస్తాడు.

"కణ్ణన్—ఎన్ సేవకన్" (కన్నయ్య నా సేవకుడు) అనే పాటలో సేవకులు పడే యిబ్బందులు నవ్వు పుట్టించేలా వివరించబడ్డాయి. "కణ్ణన్—ఎన్ సీడన్" (కన్నయ్య నా శిష్యుడు) అనే గీతంలో శిష్యుడు కలిగించే యిబ్బందులూ వాటి మూలంగా కవి జ్ఞానం సంపాదించే విషయాన్ని భారతి వివరించాడు.

కృష్ణుడు రాజుగా వచ్చి మనల్ని కాపాడుతున్నాడు. తల్లిగా వచ్చి, సకల సంపదలూ ఇస్తున్నాడు. సద్గురువుగా వచ్చి అబద్ధపు శాస్త్రాలను పరిపారేసి కొత్త జీవితం ప్రసాదిస్తున్నాడు.

ఇక ప్రియుడిగావచ్చే కృష్ణుడు, ప్రేయసి వద్ద మాయలు పన్ని ఆడుతాడు. అడవిలో కృష్ణుడికోసం వెతుకుతూ వచ్చిన ప్రేయసిముందు క్రూరుడైన వేటగాడిలా సాక్షాత్కరించి, ఆమెను బాధపడేలా చేసి, ఆ తర్వాత తన నిజరూపం చూపి ఆమెను సంతోషపెడతాడు.

మరో గీతంలో, కన్నయ్య ప్రేయసి, ''ప్రియురాలిని మరచినాడే, దీని నెవరికి చెప్పేదు సఖియా'', అని విలపిస్తుంది. చక్కని గీతం.

కొత్త బావిలో కృష్ణుణ్ణి ప్రేయసిగా భావించి పాడిన గీతాలలో కూడా భక్తిభావం చూడవచ్చు.

''ప్రసరించే కాంతిని నాకు
పరికించే చూపుని నీకు''

అని మొదలవుతుంది ఒక గీతం.

చిక్కని కవిత్వమే కాక, పాడేందుకు వీలుగా కూడా వుంటుంది. ''కణ్ణన్ పాట్టు.'' నేడు తమిళనాడులో కన్నయ పాట వినిపించని యిల్లు లేదు, వినిపించని రోజూ లేదు.



తల్లి పరాశక్తి

1910వ సంవత్సరం మొదట్లో అరవిందులు పుదుచ్చేరిలో నివసించడానికి భారతి తోడ్పడ్డాడు. మరి ఆరు నెలలకు, విప్లవ వీరుడు వ.వే.సు. అయ్యరు లండన్ నుంచి పుదుచ్చేరికి వచ్చాడు.


అరవిందులు పాశ్చాత్య సాహిత్యం, భారతీయ సాహిత్యం చదివి. యోగ మార్గంలో పయనించిన జ్ఞాని. వ.వే.సు. అయ్యరు కూడా అలాగే సాహిత్యం బాగా చదివిన విద్వాంసుడు. పాశ్చాత్య సాహిత్యం కూడా చదివిన వాడు. వాళ్ళిద్దరూ విప్లవ మార్గంలో పయనించిన వారే; మాతృదేశపు స్వాతంత్ర్యాన్ని మనసార కోరిన వారు. వాళ్ళతో సాహిత్యం గురించి మాట్లాడుతూను, కాలక్షేపం కబుర్లు చెపుతూను భారతి తన పేదరికపు దుఃఖం మరిచాడు.

ఆ రోజుల్లోనే భారతికి తల్లి పరాశక్తిలో భక్తిభావం కుదిరింది.

దైవాన్ని స్త్రీగా భావించి పూజించడాన్ని పరాశక్తి పూజ అంటారు. భారతదేశపు పాత పద్ధతుల్లో ఇది ఒకటి.

అయిదోయేట తల్లిని కోల్పోయిన భారతకి స్త్రీ పట్ల ప్రత్యేకమైన అభిమానం కలిగింది. 'అమ్మ' అనేమాట వినగానే, ఆయనకి ఉత్సాహం కలిగేది.

తల్లిలేని పిల్లవాడైన భారతిని ఆయన సవతి తల్లి ఎంతో ప్రేమగా చూసేది. ఆ తర్వాత తండ్రిని కూడా కోల్పోయి, కాశీలో నివసించే రోజుల్లో ఆయన్ని వాళ్ళ అత్తయ్య కూడా ఎంతో ప్రేమగా చూసేది.



శ్రీ అరవిందులు

ఎట్టయపురంలో చిన్న తనంలో భారతి బడికని బయలుదేరి, పలకా బలపాలు ఎక్కడో పెట్టేసి, మరిచి పోయి, చెరువు గట్టునే తోటల్లోనే కూర్చుని ప్రకృతి సౌందర్యం చూస్తూ తన్ను తాను మరిచిపోయేవాడు. అటువంటప్పుడు తండ్రి కోప్పడ కుండా వుండేలా సవతితల్లి సహక రించేది.

కాశీలో యువకుడైన భారతి కొత్త వేషభాషలు అవలంబిస్తున్న రోజులవి అయన అత్తయ్య భర్త అతను ఆచార విహీనుడని నిరసించేటప్పుడల్లా, అత్తయ్య కుప్పమ్మ అతని ఎకిఁంనిలిచేది.

కాశీనుంచి దక్షిణాదికి వచ్చి, మదరాసులో ఉద్యోగంలో చేరిన, భారతికి కలకత్తాలో ఉన్న వివేకానందుని శిష్యురాలు నివేదిత్రాదేవి ఆశీస్సులు లభించాయి. ఎంతో మనశ్శాంతి పొందిన భారతి నివేదితాదేవిని తన గురువుగా భావించుకున్నాడు. స్త్రీ స్వాతంత్ర్యం విషయంలో ఆసక్తి చూపసాగాడు.

ఇంతగా స్త్రీల అభిమానాన్ని పొందినా, తల్లి లేని లోటుని తలుచుకున్నప్పుడల్లా భారతి మనస్సులో కలుక్కుమంటూ వుండేది. మరి యిందువల్ల కాబోలు, ప్రపంచానికే యజమానురాలయిన పరాశక్తి తల్లి అంటే అయనకి అంతులేని భక్తి యేర్పడింది. ఆ కారణంగా అయన పరాశక్తిని ఉద్దేశించి పాటలెన్నో వ్రాశాడు. పరాశక్తి యొక్క యితర రూపాలైన కాళి, మారి, పార్వతి, లక్ష్మి, సరస్వతి మొదలైన వారిమీద కూడా పాటలు వ్రాశాడు. అయితే అవి మామూలు స్తోత్రగీతాలు కావు. కొత్త కొత్త భావాలతో, ఉత్సాహం కలిపించేలా వ్రాయబడిన స్తోత్రలు.

మామూలు మారియమ్మన్ పాటలో కూడా అయన, "గుడ్డలు శుభ్రం

చేసేందుకు కారముంది, ఒళ్ళు శుభ్రం చేసేందుకు భస్మముంది, స్ఫటికం శుభ్రం చేసేందుకు సానవుంది, మనసు శుభ్రం చేసేందుకు దోవ లేదే!'' అని పాడినప్పుడు, ఆ పాటలోని భావం మన కళ్ళల్లో నీళ్ళు తెప్పిస్తుంది.

ఓం శక్తి శక్తియని చెప్పూ—దుష్ట
మనో వికారాలు చంపు!

అన్నప్పుడు, భారతిలా మనలో కూడా ఆ చెడు తలపులు నశిస్తున్నాయి.

మంచి వీణ నొకటి చేసి
బయిట పారవేయదగునె?
చెప్పుము శివశక్తి! నాకు
మంచి జ్ఞాన మొసగినావు
శక్తి కూడ ఒసగుము. ఈ
జగతి కోసము బ్రతుక నిమ్ము
చెప్పుము శివశక్తి! భూమి
బారముగ బ్రతుకదగునా ?

అని మరో గీతంలో కవి అడుగుతున్నాడు. ఆయన భక్తిలో స్వార్థం లేదు; సొంత లాభం కోసం కాదు ఆయన భక్తి ఈ లోకం లాభం పొంది అభివృద్ధి చెందాలన్నదే తన ఆశయమని భక్తి గీతాలలో కూడా ఆయన తెలియజేశాడు. అనగా, ఇతరుల బాగునే భారతి కోరాడు.

భక్తి గీతాలూ తాత్త్విక గీతాలూ వ్రాయడంలోనే కాదు, పిల్లలకి సులభంగా అర్థమయ్యే గేయాలు వ్రాయడంలోనూ ఆయన గొప్పవాడు. అని మొదలయ్యే

పరిగెత్తి ఆడాలి పాపా—నువ్వు
బద్ధకం మానాలి పాపా
కలిసి మెలిసి ఆడాలి పాపా—ఎవ్వ
రని ఏమి అనబోకు పాపా.

బాల గీతంలో పిల్లలు సాధారణంగా ఆడిపాడి సంతోషంగా ఉండాలని ఉద్బోధించడంతోపాటు, పిల్లలు చాలామంది ఒకచోట చేరి పోట్లాటలూ అవీ లేకుండా కలిసి మెలిసి

వుండవలసిన స్నేహధర్మాన్ని పెంచుతున్నాడు భారతి.

సంఘంలో కనిపించే పేదవాడు, ధనవంతుడు, పైజాతి, కింది జాతి మొదలైన మూఢ విశ్వాసాలను భారతి యీ గీతంలో తూర్పార పట్టాడు.

ప్రపంచంలోని వారందనీ ఒకటిగా చూశాడు కవి. ప్రపంచంలోని పనులన్నీ తల్లి పరాశక్తి పనులుగానే భావించాడు. "సోమరితనం తొలగించే సాహసమే శక్తి, మాటలో వెలుగొందే కాంతియే శక్తి!" అని వివరించే ఒక గీతంలో "కళ్ళ ముందు కనిపించే పనియే శక్తి!" అని చేసే పనినే దైవంగా భావించాడు భారతి. మరో గీతంలో, "ప్రపంచంలోని పనులన్నిటినీ సహర్షంగా చేద్దాము" అనీ, "సందులు శుభ్రం చేసే శాస్త్రం నేర్చేము" అనీ ఉద్ఘోషించాడు.

భారతి గీతాలలో చాలావరకు పామరుల నోళ్ళలో నలిగే సులభమైన ఛందస్సులు సులభమైన బాణీలు అనుసరించి వ్రాయబడినవే. తన గీతాలు పుస్తకాలలో మాత్రమే కాకుండా ప్రజల నోళ్ళలో నలిగి, మానవ సమాజాన్ని మార్చ డానికి తోడ్పడాలని కవిగా భారతి ఆశయం.



గూఢచారుల బెడద

1911లో దక్షిణాన మణియాచ్చి అనే రైలు స్టేషనులో వాంచి అనే యువకుడు ఆష్ అనే జిల్లా కలెక్టరుని కాల్చి చంపేసి, తర్వాత తనను తాను కాల్చుకుని కన్ను మూశాడు. ఈ సంఘటన తీవ్ర సంచలనం కలిగించింది. తూత్తుకుడిలో క్రూరంగా ప్రవర్తించిన ఆష్‌ని చంపడానికిగాను పుదుచ్చేరిలో కుట్ర జరిగినట్టు ప్రభుత్వం భావించింది. అందువల్ల భారతి మొదలైన పుదుచ్చేరి దేశభక్తుల్ని బ్రిటిష్ పోలీసు వారు బాధించసాగారు.

రెండు వందల మంది మదరాసు పోలీసులు పుదుచ్చేరి సరిహద్దులో బస చేశారు. భారతి, వ.వే.సు. అయ్యరు, శ్రీనివాసాచార్య - వీళ్ళని కనక బ్రిటిష్ సరిహద్దుల్లోకి తీసుకువచ్చి ఒప్పగించే వారికి వెయ్యి రూపాయల చొప్పున బహుమతి యిస్తామంటూ నోటీసు అంటించారు. పుదుచ్చేరిలో మదరాసు పోలీసుల గూఢచారులు పలువురు తిరగసాగారు. భారతి మొదలైన వాళ్ళని, ఎక్కడికి వెళ్ళినా, వెంబడించ సాగారు.


ఎన్నో మారువేషాలలో గూఢచారులు భారతి యింటికి వచ్చేవారు. భారతిని మాటల్లోకి దింపి, ఆయన మనస్సుని పసి గట్టడానికి ప్రయత్నించేవారు. బాంబులు, తుపాకులు మొదలైనవి ఉపయోగించే కుట్రల్లో ఆయనకి భాగం ఉన్నదేమోనని తెలుసుకోవడానికి యత్నించారు.

బాంబులు, తుపాకులు - ఉపయోగించే పద్ధతులలో భారతికి నమ్మకం లేదు. అలాంటి ప్రయత్నాలను ఆయన నిరసించాడు కూడా. అయినా పోలీసుల బెడద ఆయనకి తప్పలేదు.

ఒకసారి ఒక పోలీసు గూఢచారి రత్నాల వర్తకుడిగా భారతి వద్దకు వచ్చాడు. అతన్ని చూసిన భారతి, "ఏమయ్యా! నా వద్ద కొన్ని (సాహిత్య) రత్నాలున్నాయి. వాటిని కొనమని మీ సర్కారువారికి సిఫార్సు చెయ్యరాదూ? మీ వద్ద పోలీసు డైరీ వుందికదూ;" అన్నాడు. దణ్ణం పెట్టి అతను కాస్తా తప్పుకున్నాడు.

ఇంకోసారి బోడితలా కాషాయ వస్త్రాలతో ఒకతను వచ్చాడు. తాను సాహిత్య ప్రియుడిననీ, పోలీసుల కళ్ళల్లో పడకుండా భారతి పాటలు వినాలనే కోరికతో తాను వచ్చాననీ చెప్పాడు. అతను కూడా గూఢచారి అని ఊహించిన భారతి అతను రావడం కనిపెట్టి. "కుక్క కూడా బ్రతుకుతుందీ బ్రతుకు" అని పాడసాగాడు. వచ్చినవాడు నమస్కరించాడు. భారతి నవ్వాడు. "గృహస్థు నమస్కరించాలి. సన్న్యాసి ఆశీర్వదించాలి. ఇది కూడా తెలియని ఓ వేషదారి! గొప్పగా బ్రతుకు; నీచ విషయాలు ఆశించకు." అని చెప్పి పంపించాడు.

వ.వే.సు. అయ్యరు



ఒకసారి వ.వే.సు. అయ్యరు యింటి దొడ్లో నూతిలో మూతగల ఒక జాడీ దొరికింది. అది ఎవరో అందులో వేశారు. అయ్యరు, భారతి మొదలైనవారు ఆ జాడీని అధికారుల వద్దకు తీసుకువెళ్ళి, వాళ్ళ సమక్షంలో దాన్ని పగల గొట్టారు. జాడీలో ఏవో కొన్ని కాగితాలున్నాయి. అయ్యరు, భారతి, నీలకంఠ బ్రహ్మచారి మొదలైన దేశభక్తులు తెల్లవారి నందరినీ చంపాలని పథకం వేసుకున్నట్టుగా అచ్చు వేసిన కరపత్రాలు అందులో ఉన్నాయి. ఇది మదరాసు పోలీసువారి మనుషుల కుట్ర అని అయ్యరూ భారతీ నిరూపించారు.

ఇటువంటి చిన్న చిన్న బెడదలు ఫలించకపోవడంతో, ఫ్రెంచి ఇండియా అధికారుల ద్వారా మదారాసు పోలీసులు కొన్ని కుతంత్రాలు పన్నారు. నిర్దేశించిన ఒకరోజు లోపల పుదుచ్చేరిలో నివసించే పరాయి వారంతరూ అయిదు మంది మేజిస్ట్రేట్ల సంతకాలు తీసుకువస్తేనే, పుదుచ్చేరిలో ఉండవచ్చుననే ఒక చట్టం తీసుకు వచ్చారు. భారతి మొదలైన వారికి మాజిస్ట్రేట్ల సంతకాలు లభించవని మదరాసు పోలీసులు అనుకున్నారు!

వ.రా



నెల్లైయప్పర్



భారతిదాసన్





ఈ గౌరవ మేజిస్ట్రేట్ల సంతకాలు ఎలా పొందడమా? అని భారతి మధనపడ్డాడు. అప్పు డాయన కులవైశ్యుడైన శంకర సెట్టిగారనే ఒక ప్రముఖుడి వద్దకు వెళ్ళాడు. "సెట్టి గారు! మీ రంతా వుండగా మేము పుదుచ్చేరి విడిచిపెట్టి వెళ్ళవలసిందేనా? అని అడిగాడు.

విషయం గ్రహించిన సెట్టిగారు, "ఇంతేగదా! నేనే ఒక గౌరవ మేజిస్ట్రేట్ని. ఈ సాయం కాలంలోగా మరి నలుగురు మేజిస్ట్రేట్ల సంతకాలు నేను తీసుకు వస్తాను. ఏమీ దిగులు పడకండి. "అన్నాడు. కొండలా వచ్చిన ఆపద మంచులా కరిగి పోయింది.

సాహిత్య శిష్యులు

భారతి పుదుచేరిలో ఉండే రోజుల్లో, ఆయన్ని తమ సాహిత్య గురువుగా ముగ్గురు యువరచయితలు స్వీకరించారు. వ. రామస్వామి (వ.రా.), కనక సుబ్బరత్నం ('భారతిదాసన్'), పరలి. సు. నెల్లైయప్ప పిళ్లై - ఈ ముగ్గురూ భారతి బ్రతికి వున్నప్పుడూ మరణించిన తర్వాత కూడా ఆయన సాహిత్య సంపదను లోకానికి పరిచయం చెయ్యాలని కృషి చేసిన ప్రముఖులలో ముఖ్యులు. అందరూ భయపడిన ఆ రోజులలో, సాహసించి నెల్లైయప్ప పిళ్లైయే భారతి గీతాలు కొన్నిటిని సంకలించి విడివిడిగా నాలుగు పుస్తకాలుగా ప్రకటించారు. భారతి మరణించిన తర్వాత ఆయన మహాకవి కాదనీ మామూలు కవి అని కొందరు అభిప్రాయ పడ్డారు. ఈ అభి ప్రాయాన్ని ఖండించి, భారతి కవితాశక్తిని వివరించి, ఆయన మహాకవే అని చాటి చెప్పినవాడు వ.రా., భారతిచే ప్రభావితుడైన "భారతి దాసన్'. తమిళ దేశపు సుప్ర సిద్ధ కవులలో ఒకరుగా కీర్తి గడించారు.

భారతి, ఆయన భార్య యిద్దరు కుమార్తెలు, ఇతర స్నేహితులు

సాహిత్యంలో కొత్త ప్రయోగాలు


తమిళ పత్రికలు లేకపోవడం వల్లనూ తన పుస్తకాలు అచ్చువేసుకో
పోవడంవల్లనూ భారతి 1912 నుంచి మదరాసులోని ఆంగ్ల పత్రికలకు 'సంపా
కుడికి లేఖలు' వ్రాయసాగాడు. వీటిని అనిబిసెంటు నడిపే 'న్యూ ఇండియ
దినపత్రికా 'కామన్ వీల్' వార పత్రికా, కస్తూరి రంగ అయ్యంగారు గారి 'హిం
దినపత్రికా ప్రకటించేవి.

రాజకీయ, తాత్త్విక విషయాలు గురించి భారతి వ్రాసిన యీ ఆంగ్ల లే
'సంపాదకుడికి లేఖలు' శీర్షిక కోసం వ్రాయబడినవే అయినప్పటికీ, అవి మ
వ్యాసాలుగా కూడా రాణించాయి. ఇవి భారతి వ్రాసిన ఆంగ్ల కవితలూ 'అగ్ని అం
అదర్ పొయమ్స్, ఎస్సేస్ అనే రెండు పుస్తకాలుగా వెలువడ్డాయి.

అదృష్టవశాత్తూ, భారతిని ఎంతగానో అభిమానించిన వారిలో ఒక
ఏ. రంగస్వామి అయ్యంగారు 1915లో 'స్వదేశమిత్రన్' అధిపతి సంపాదకు
అయ్యారు. పుదుచ్చేరిలో పేదరికంతో భారతి బాధపడుతున్నట్టు తెలుసుకు
స్వదేశమిత్రన్‌కి వ్యాసాలు వ్రాయమని ఆయన భారతిని కోరాడు. అంతేకా
భారతి వ్రాసినా వ్రాయక పోయినా నెలనెలా 30 రూపాయలు ఆయన భార్య
మనిఆర్డరు ద్వారా పంపబడు తుందని రంగస్వామి అయ్యంగారు తన ఔదార్య
తెలియజేశాడు.

స్వదేశమిత్రన్‌కి భారతి. వ్రాయసాగిన తొలి వ్యాసాలు 'తరాసు' (త్రాసు
అనే పేరుతో సంకలించబడ్డాయి. ప్రతిరోజూ జరిగే సంఘటనలు ఆధారం చేసుక
మనతో ప్రతిరోజూ మెలిగే మనుష్యుల్ని చిత్రిస్తూ, సజీవమైన వాక్చిత్రా

సంతరించడంలో తనకు శక్తి కల దన్న విషయాన్ని 'తరాసు' ద్వారా భారతి తెలుసుకున్నాడు. 'తరాసు' ననుసరించి "పిడుగుల పాఠశాల", "సముద్రం వంతెన మీద" మొదలైన వాక్చిత్రాలు వెలువడ్డాయి. వీటిలో మానవుల వర్ణన, వారి ఆలోచనా ధోరణి, మాటల తీరు, వారి గొప్పతనం అల్పత్వం మొదలైన వాటిని కళ్ళకి కట్టినట్లుగా ఆయన తెలియజేశాడు. తన మిత్రుల కందరికీ ముద్దు పేర్లు పెట్టి వాళ్ళకి తమిళ సాహిత్యంలో శాశ్వత కీర్తి సంపాదించి పెట్టాడు. ఎప్పుడూ ఆయనలో వేదాంత విషయాలు మాట్లాడే ఒక మిత్రుడు "బ్రహ్మరాయ అయ్యరు" అయ్యాడు. నాలుగిళ్ళను దాటి.



ఎ. రంగస్వామి అయ్యంగారు

వినిపించే బ్రహ్మరాయ అయ్యరు మాటలు "పిడుగుల పాఠశాల" అయినాయి. తెల్లని ఎలుకలు పెంచే ఒక మిత్రుడు "పిల్లెలుక చెట్టియారు" అయ్యాడు. అద్దె డబ్బు అడగడానికని వచ్చి, భారతి పట్ల ఎంతో గౌరవంగా మెలిగి, చివరికి అద్దె బాకీని అడక్కుండానే తిరిగి వెళ్ళే యింటి యజమాని "ఆముదం చెట్టియారు" అయ్యాడు.

పరమ సాధువైన ఒక గుడి అర్చకుడు "కొంకణ భట్టర్" అయ్యాడు. సంఘ సంస్కరణలు, స్త్రీల స్వాతంత్ర్యం గురించి ప్రసంగించే వేదవల్లి. అమ్మాళ్ ఆ పేరు తోనే ప్రత్యక్షమై పురుషుల్ని తూర్పార పట్టింది. పుదుచ్చేరిలో పూర్వముష్ణ సముద్రపు వంతెన మిద కూర్చుని మిత్రులు చెప్పుకునే లోకాభిరామాయణం భారతికి పెక్కు వ్యాసాలకు సామగ్రి సమకూర్చింది. తాను కవి మాత్రమే కాక, తమిళ వచన రచనలో కొత్తదనం ప్రవేశపెట్టిన వాడని కూడా భారతి గ్రహించాడు.

"కవిరాజూ కమ్మరీ"

"కదై కొత్తు" "(కథా గుచ్ఛం)", "నవ తంత్ర కథలు" మొదలైన హాస్య రస ప్రధానమైన కథలు ఈ రోజుల్లో వెలువడ్డాయి. "కదై కొత్తు"లోని 'కవిరాజూ కమ్మరీ' అనే కథలోని సారాంశం ఇది :—

ఒక రోజు ఒక కవిరాజు వీధి గుండా వెడుతున్నాడు. ఆ వీధిలో ఒక కమ్మరి కొలిమి. కమ్మరి పాట పాడుతున్నాడు. ఆ పాట ఆ కవి వ్రాసింది. ఎంతో సంతోషంగా పాట వింటాడు కవి తన పాటలు ప్రజల నోళ్ళలో నలుగుతున్నందుకు సంతోషించాడు. కాని ఉన్నట్టుండి కవి ముఖం కందగడ్డ అయింది, కవి వ్రాసిన పాటలోని మాటల్ని మార్చివేసి కమ్మరి తన యిచ్ఛ వచ్చినట్టుగా పాడుతున్నాడు.

వెంటనే కవి కొలిమి వద్దకు వెళ్ళాడు. కమ్మరి వాడే పనిముట్లని చిందర వందర చేశాడు.

"ఎవర్రా పిచ్చివాడా! నా పని ముట్లని చిందర వందర చేశావు! అవి నా బతుకు తెరువు." అన్నాడు కమ్మరి

"బాబా! ఇందాక నువ్వు పాడిన పాట వ్రాసిన కవిని నేను. నా పాటను నీ యిచ్ఛ వచ్చినట్టు పాడి ఖూనీ చేశావు పాటలోని మాటలు నా బతుకు తెరువు." అని కవి కమ్మరికి పాఠం చెప్పాడు.

కవితల్ని క్రమం తప్పకుండా సరిగ్గా చదవాలని ఈ విధంగా భారతి తెలియజేశాడు.



"వర్ధిల్లు మా యువకుడా!"

1918, నవంబరులో భారతి పుదుచ్చేరి నివాసం ముగిసింది. పెద్ద చెరసాల వంటి పుదుచ్చేరి నుంచి ఆయన బయట పడ్డాడు. ఆయన్ని ఖైదుచేసి, 24 రోజులు చెరసాలలో ఉంచి ఆ తర్వాత విడుదల చేశారు. తిరునెల్వేలి జిల్లాలో తమ అత్తవారి ఊరు కడయం అనే గ్రామంలో ఆయన నివసించసాగాడు.

పదేళ్ళకు తర్వాత బ్రిటిష్ ఇండియాలో స్వతంత్రంగా తిరగసాగిన భారతి తన రచనల నన్నిటినీ సేకరించి వాటిని 40 భాగాలుగా అచ్చువేద్దామని అభిలషించాడు. అందుకు ఒక పథకం కూడా తయారు చేశాడు. వర్దీకి తనకు ధన సహాయం చేయవలసిందిగా కోరుతూ మిత్రులకు లేఖలు వ్రాశాడు. కాని ఎదురు చూసినట్టుగా డబ్బు సేకరించ లేకపోయాడు. అందువల్ల తన రచనల్ని అచ్చువేసుకోవాలనే కోరికను ఆయన వదులుకున్నాడు.

భారతి బ్రిటిష్ ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించడం వల్ల, ఆయనకి సహాయం చేస్తే తామూ ప్రభుత్వంవారి కోపానికి పాల్పడతామేమోనని పలువురు భయపడ్డారు.

మహాత్ముడికి శుభాకాంక్షలు

1919, మార్చి నెలలో భారతి ఉన్నట్టుండి మదరాసుకి వచ్చాడు. మళ్ళీ అక్కడ ఏదైనా ఉద్యోగం దొరుకుతుందేమోనన్న ఆశతో కాబోలు వెళ్ళివుంటాడు.

అప్పుడు గాంధీ మహాత్ముడు మదరాసు వచ్చాడు. సహాయ నిరాకరణోద్యమం అనే ఒక గొప్ప ఉద్యమాన్ని ఆయన తలపెట్టాడు.

మదరాసు వచ్చిన భారతి గాంధీ మహాత్ముణ్ణి దర్శించాడు. "మీరు ప్రారంభించనున్న ఉద్యమానికి నా శుభాకాంక్షలు" అని ప్రశంసించాడు.

ఆ రోజు సాయంకాలం తిరువల్లిక్కేణి బీచిలో తాను ఏర్పాటు చేసిన ఒక పెద్ద సభలో "మహాత్మా గాంధీ పంచకం" అనే కొత్త కవిత చదివాడు. "వర్థిల్లు మా నాయకుడా!" అని మొదలయ్యే ఆ కవితలో, "మహా హత్యను తలపించే

1920లో ఒక మిత్రుడికి భారతి వ్రాసిన లేఖ

[illegible]

యుద్ధమార్గం నిరసించావు'' అనీ ''దానికంటెను శక్తివంతము ధర్మ మార్గము'' అనీ గాంధీజీ అహింసా మార్గాన్ని కవి ప్రశంసించాడు. పైగా, గాంధీ మహాత్ముని ''సహాయ నిరాకరణోద్యమంవల్ల ఇండియా భవిష్యత్తుని ఊహించి, వైరం మరచి వసుధ వర్ధిల్లగా సన్మార్గ మిదే!'' అని దూరదృష్టితో చెప్పాడు.

మహాత్మాగాంధీని మరో గీతంలో కూడా ప్రశంసించాడు. ''భారతమాతా నవరత్నమాలై'' అనే గీతంలో, ''హాని తలపెట్టని మాతృదేశపు ఉద్యమం ద్వారా అభివృద్ధిని'' సాధించే మహనీయుడనీ,

వేడియు చలియు ఆత్మకు లేవు
బడలికయు పతనము భక్తులకు లేవు;
ప్రారంభింతము ధర్మ యుద్ధము!
అన్నాడు గాంధి, గౌరవ పాత్రుడు -

అనీ ప్రశంసించాడు.

తిలక్ శిష్యుడుగా ప్రసిద్ధి కెక్కిన భారతి, తిలక్ తర్వాత దేశానికి నాయకత్వం వహించిన గాంధీజీని, మనసార ప్రశంసించాడు.



మళ్లీ మదరాసులో

1920 చివరలో భారతి స్వదేశ మిత్రన్‌లో మళ్ళీ చేరాడు. అక్కడ అయనకి విశిష్టమైన గౌరవం లభించింది. మామూలు పనులతో పాటు అయన మళ్ళీ కథలు, వ్యాసాలు, సంగ్రహవార్తలు మొదలైనవి వ్రాశాడు.

భారతి తిరువల్లిక్కేణిలో సింగప్పెరుమాళ్ కోయిల్ వీధిలో ఒక యింట్లో ఉండేవాడు. అదే అయన చివరిసారిగా ఉన్న యిల్లు.

మదరాసు తిరువల్లిక్కేణిలో భారతి తన చివరి రోజుల్లో నివసించిన యిల్లు



ఆ రోజుల్లో అన్నమాట, భారతికోసం ఆయన పాత మిత్రుడు నీలకంఠ బ్రహ్మచారి వచ్చాడు. విప్లవ ఉద్యమంలో పాల్గొన్న నీలకంఠన్ చాలాకాలం చెరశాలలో ఉన్నాడు. చెరశాలనుంచి విడుదల అయిన తర్వాత కూడా, ఆయన తీవ్రవాదిగానే ఉండేవాడు. ఆయన్ని చూసి అందరూ తప్పుకునేవారు. రాబడి యేమీ లేకపోవడంతో, ఆయన పస్తులుండేవాడు.

భారతి యింట్లో లేడు. నీలకంఠుని విషాదగాథ విన్న భారతి కుమార్తె శకుంతల తనవద్ద వున్న రెండణాలు ఆయనకిచ్చింది. దాంతో కడుపు నింపుకుని, భారతి యింట్లో వున్న సమయం చూసి ఆయన మళ్ళీ వచ్చాడు. "స్వామి! నేను భోజనం చేసి మూడు రోజులయింది!" అని భారతితో అన్నాడు, బాధగా.

భారతి మనస్సు వికలమై పోయింది. "ఏమి లోక మిది! దేశ భక్తు లిలా తిండికి బాధపడవలసిందేనా!" అని బాధ పడ్డాడు. అప్పుడు పక్కనున్న వారివద్ద అయిదు రూపాయలు అప్పు తీసుకుని, అది యిచ్చి ఆయన్ని పంపించాడు.

"భారత జాతి వర్ధిల్లాలి!"

దేశంలో ప్రజలు ఇలా ఆకలితో అలమటించవలసిందేనా? అందులోనూ దేశం కోసం అసువులు అర్పించడానికి సాహసించిన దేశభక్తులు ఇలా పస్తులుండ వలసిందేనా? ఇది తలకుని భారతి మరీ బాధ పడ్డాడు. తత్ఫలితంగా అద్భుతమైన గేయం ఒకటి వెలువడింది.

"భారత జాతి వర్ధిల్లాలి!" అనే ఆ గేయంలో, ప్రపంచం ముక్కుమీద వేలు వేసుకునేలా భారతీయులు సాటిలేని ఒక సమాజాన్ని స్థాపిస్తారని భారతి పేర్కొన్నాడు. మదరాసు బీచిలో జరిగిన బహిరంగ సభలో ఆయన చివరి గేయం ఇదే!

పల్లవి

భారతజాతి వర్ధిల్లాలి వర్ధిల్లాలి
భారతజాతి వర్ధిల్లాలి! జయజయ

(భారత)

అనుపల్లవి

ముప్ఫయి కోట్ల జన సమూహం
   సమగ్రత కిది ప్రతి రూపం
సాటి యెరగని జన సమూహం
   జగతికే ఒక అపురూపం.

(భారతి)

1. మనుషుల తిండిని మనుషులే
   అపహరించే అలవాటు ఉండేనా!
మనుషుల బాధలు మనుషులు
   ఊరక చూసే అలవాటు ఉండేనా?-ఇక
దేశంలో ఉండేనా? మనలో
   నెలకొని ఉండేనా?

....(భారత)

2. ఇక ఒక ధర్మం నెలకొల్పుదాం
   అహరహమూ దాన్ని పాలిద్దాం
ఎవరికైనా తిండి కరువైతే
   జగతినే మరి కాల్చి వేద్దాం.

....(భారతి)

3. అందరిదీ ఒకే కులం ఒకే జాతి
   అందరూ భారత దేశీయులు
అందరూ సమధర్ములు సమానులు
   అందరూ ఈ దేశపు రాజులు
మన మందరం ఈ దేశపు రాజులం
   మన మందరం ఈ దేశపు రాజులం.

మహాకవి భారతిలోని భావ సంపద అంతా వీరావేశంతో పెల్లుబికి పైకి వచ్చిన యీ కవిత తమిళ భాషలోని గొప్ప కవితలలో ఒకటి.

ప్రస్తుతం భారతిని 'అమరుడు' అనడం ఎంతైనా తగి వున్నది 'మనిషికి మరణంలేదు' అనీ, 'అతను శాశ్వతుడు' కావచ్చుననీ అయన పదే పదే వ్రాశాడు, చెప్పాడు. ఈ సందర్భంలో, యముణ్ణి కూడా నిర్లక్ష్యం చేస్తూ అయన ఒక గేయం వ్రాశాడు. మనిషి ప్రాణాలు తీసుకు పొయ్యేవాడు యముడు అతనితో భారతి అన్నాడు గదా —

యముడా! గడ్డి పోచగా భావిస్తున్నాను నిన్ను
   నా దగ్గరికి రా, కాళ్ళతో తొక్కుతాను నిన్ను.

ఆయన యముణ్ణి అలా నిర్లక్ష్యంగా చూశాడు "పూర్వం, సర్వేశ్వరా అంటూ అలమటించిన ఆ గజేంద్రుడి (ఏనుగు) ప్రాణాన్ని హరించేందుకు నువ్వు మొసలి రూపంలో వెళ్లి చివరికి హరించలేక పోయావు, మొసలియే ప్రాణం విడిచింది; మార్కండేయుడి ప్రాణాన్ని హరించేందుకు ప్రయత్నించి నువ్వు పడిన పాట్లు అప్పుడే మరిచి పోయావా?" అని యీ కవితలో భారతి పేర్కొన్నాడు. తన అంతిమ కాలం దగ్గర పడిందన్న విషయాన్ని ఆయన ఊహించినట్లున్నాడు.

ప్రతిరోజూ భారతి తిరువల్లిక్కేణి పార్థ సారథి స్వామివారి ఆలయానికి వెళ్ళి దేవుణ్ణి



1920లో భారతి -
కారైక్కుడిలో తీసిన ఛాయా చిత్రం

ఏనుగు కాలుకింద భారతి

సేవించి వచ్చేవాడు. వట్టిచేతులతో వెళ్ళేవాడు కాదు. కొబ్బరికాయ, పళ్ళు తీసుకు వెళ్లేవాడు. వాటిని ఆయనే స్వామివారికి నైవేద్యం పెట్టి, గుడిలో వున్న యేనుగుకి కొబ్బరికాయా పళ్లూ పెట్టేవాడు. ఏనుగు దగ్గరికి నిర్భయంగా వెళ్ళి, "మిత్రుడా! నేను భారతిని వచ్చాను" అని దాంతో మాట్లాడుతూ అవి యిచ్చేవాడు. ఏనుగు ఆయన్ని బాగా గుర్తుపట్టి కొబ్బరికాయా పళ్లూ గ్రహించేది.

1921 జూనులో ఏనుగు మదమెక్కి వుంది. దాన్ని గుడి ప్రాకారానికి ఒక పక్కగా ఇనుప గొలుసులతో కట్టి వుంచారు.

రోజూ వచ్చేటట్లుగా, భారతి కొబ్బరికాయా పళ్ళతో ఏనుగు వద్దకు ఆ రోజూ వచ్చాడు. 'ఏనుగు మదంతోవుంది; దగ్గరికి పోవద్దు" అని అక్కడున్నవారు కేకలు పెట్టారు. కాని ఆయనకి వినిపించలేదు. కొబ్బరికాయా పళ్ళతో ఏనుగుని సమీ



పించారు. ఎక్కడో చూస్తున్న ఏనుగు తలను తిప్పింది. తలను తిప్పిన ఏనుగు తొండం భారతికి తగిలింది, దుర్బల శరీరుడైన భారతి కింద పడ్డాడు. తల మీద ఒక గాయం; ఒళ్ళు రాచుకు పోయింది. భారతి మూర్ఛపొయ్యాడు.

ఏనుగు కాలి కింద భారతి పడి వుండడం చూసిన జనులు కుయ్యో మొర్రో అంటూ అరిచారు. ఆయన్ని అక్కడినుంచి తీసుకు వచ్చే ధైర్యం ఎవరికీ లేక పోయింది. కింద పడిపోయిన భారతిని ఏనుగేమీ చెయ్యలేదు. ఆయన తన మిత్రుడని అది తెలుసుకుంది కాబోలు! అది కనక అనుకొని వుంటే, భారతిని తొండంతో పైకెత్తి, కింద పడేసి రాచి, కాళ్ళతో తొక్కి హింసించి వుండవచ్చు. కాని అలా యేమీ చెయ్యలేదు.



చూసినవారంతా మదపుటేనుగుని సమీపించడానికి భయపడ్డ ఆ తరుణంలో, భారతి మిత్రుడు కువళై కణ్ణన్ యీ సంగతి తెలుసుకున్నాడు. తన లావు పాటి శరీరాన్ని మోసుకుంటూ, పరుగు పరుగున వచ్చాడు. ముందు వెనకలు చూడలేదు. ఏనుగు కాళ్ళ వద్దకు వెళ్లాడు. భారతిని బుజాన వేసుకుని, బయటికి వచ్చాడు. అప్పుడూ ఏనుగు ఏమీ చెయ్యలేదు; ఊరికే చూస్తూ నిలబడింది.

"వీర యోధుడు కువళైయూర్ కణ్ణన్ అనువాడు" అని భారతి ప్రశంసించిన కువళై కణ్ణన్ భారతిని కాపాడాడు తర్వాత అయన్ని రాయపేట ఆస్పత్రికి తీసుకు వెళ్ళారు.

గాయాలు నయమై భారతికి కులాసా చిక్కేందుకు కొన్ని రోజులు పట్టింది. ఏనుగు దెబ్బ వల్లనే భారతి కన్నుమూసినట్లుగా ఇప్పటికీ కొందరు భావిస్తున్నారు. కాని యిది నిజం కాదు.

కోలుకున్న భారతి, "కోయిల్ యానై" (గుడి యేనుగు) అనే ఒక వ్యాసం కూడా వ్రాశాడు. అనుకుని వుంటే ఆ యేనుగు తనను సులభంగా పైకెత్తి కింద పడేసి హింసించి వుండేదని ఆయన యీ వ్యాసంలో వ్రాశాడు.

ఏనుగు సంఘన జరిగి, కోలుకున్న తర్వాత కూడా, ఆ యేనుగుకి భారతి కొబ్బరికాయా పళ్ళూ పెడుతూ వచ్చినట్లు భారతి చిన్న కుమార్తె శకుంతల వ్రాసింది. ఆ తర్వాత, భారతి ఉద్యోగానికి వెళ్లేవాడనీ, పూర్వంలా జాతీయ ప్రసంగ చేసేవాడనీ, బీచికి వెళ్ళేవాడనీ, సభలలో మాట్లాడుతూను పాడుతూను సంతోషంగా ఉండేవాడనీ శకుంతలగారు పేర్కొన్నారు.

తమ "కాలన్ పాట్టు"లో (యముడి పాట) సర్వేశ్వరా అంటూ గజేంద్రుడనే యేనుగు అలమటించిన విషయాన్ని భారతి యముడికి గుర్తు చేశాడు గదా! ఏనుగు రూపంలో వచ్చి భారతి ప్రాణాలు హరించేందుకు యముడు సాహసించలేదు కాబోలు.

చివరి రోజు

కాని మరణ సమయం దగ్గర పడినప్పుడు, ఏదో ఒక విధంగా యముడు రాక తప్పదు.

ఏనుగు దెబ్బ సంఘటన జరిగిన రెండు నెలలకి భారతికి బంక విరోచనాలు పట్టుకున్నాయి.

చివరి ఘడియలు దగ్గర పడ్డాయని గ్రహించాడో యేమో, ఆయన మందు పుచ్చుకోవడానికి నిరాకరించాడు. ఆయన మరీ బలహీనుడయ్యాడు. కాని ఆయన మొండిపట్టు మాత్రం మానలేదు. భార్య చెల్లమ్మ ఎంతో చెప్పి చూసింది. ఇరుగు పొరుగు వాళ్ళూ చెప్పారు. అయినా మందు పుచ్చుకొవడానికి భారతి ఒప్పుకోలేదు.

భారతి ఎంతగానో గౌరవించే మిత్రుడు వ.వే సు. అయ్యారు కూడా భారతితో ఇలా అన్నాడు. ''భారతి! నువ్వు మందు పుచ్చుకోనని మొండిపట్టు పట్టావుటగదా! మందు పుచ్చుకుని నయం చేసుకోవద్దా?'' అయినప్పటికీ భారతి సమ్మతించలేదు.

1921, సెప్టెంబరు 11 సాయంకాలం భారతి ఆరోగ్య పరిస్థితి యేమీ బాగా లేదు. ఆయన మగతగా ఉన్నాడు.

భారతి మిత్రుడు నీలకంఠ బ్రహ్మచారి, పరలి చు. నెల్లైయప్పర్ మొదలైన వారూ, భారతి బంధువు కి. లక్ష్మణ అయ్యారూ దిగులు పడుతూ భారతి యింట్లో వున్నారు.

వాళ్ళ ప్రయత్నం వల్ల ఒక డాక్టరు వచ్చాడు. భారతిని చూసి, ఇప్పుడెలా వుంది మీ ఒంట్లో? అని అడిగాడు. భారతికి కోపం వచ్చింది. ''ఎవరికి ఒళ్ళు బాగాలేదు? నేను బాగానే వున్నాను. మీ కందరికీ మరేమీ పనిలేదా?'' అని విసుక్కున్నాడు. గత్యంతరం లేక వచ్చిన డాక్టరు వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి భారతి భార్య చెల్లమ్మ కూతురు శకుంతలను దగ్గరికి పిలిచి, ''నాన్నకు నువ్వు మందిస్తే, పుచ్చుకుంటారేమో'' అంది. మందు తీసుకువచ్చి తండ్రికి యిమ్మని చెప్పింది. భారతికి ముద్దుల కూతురు శకుంతల. మసక చీకట్లో మందిస్తున్నట్టుగా అనుకుని, పక్కనున్న బార్లీ నీళ్ళు తండ్రికిచ్చింది శకుంతల. మందు వద్దన్నాడు భారతి. అయినా ఏమనుకున్నాడో యేమిటో, వెంటనే గ్లాసు తీసుకుని ఒక గుక్కెడు తాగాడు. ''అమ్మా, నువ్విచ్చింది మందు కాదు, బార్లీ నీళ్లు!'' అన్నాడు. మళ్లీ ఆయనకి మందివ్వడానికి శకుంతలకు మనస్కరించలేదు. ఆమె హాలులోకి వెళ్లి పడుకుంది.

భారతికి మగతగా ఉండేది; తెలివి వస్తుండేది. తెలివిగా ఉన్న సమయంలో ఆయన నీలకంఠ బ్రహ్మచారితో, "హమానుల్లా ఖాను గురించి ఒక వ్యాసం వ్రాసి, రేపు ఆఫీసుకి తీసుకు వెళ్లాలి" అని చెప్పాడు. అప్పుడు అఫ్ఘనిస్తానుని హమానుల్లా ఖాను పరిపాలిస్తూ వుండేవాడు; బ్రిటిష్‌వాళ్లకి పరమవిరోధి. మహా సాహసవంతుడు.

భారతి చెప్పిన యీ మాటలే ఆయన చివరి మాటలు. ఆ మరునాడు తప్పకుండా తాను ఆఫీసుకి వెడతానని ఆయన అన్నాడు.

కాని ఆ రాత్రి, సుమారు ఒకటిన్నరకు భారతి శాశ్వతంగా కన్ను మూశాడు.

తెల్లవారింది

భారతి మరణవార్తను మిత్రులకు తెలియజేశారు. వకీలు దురైస్వామి అయ్యరు, హిందీ ప్రచారకులు వి. హరిహర శర్మ, నీలకంఠ బ్రహ్మచారి, వి. చక్రైరై సెట్టి, సురేంద్రనాథ్ ఆర్యా, మండయం శ్రీనివాసాచార్య, కృష్ణస్వామి శర్మ మొదలైన వారు భారతి భౌతిక దేహాన్ని మోసుకువెళ్లి, కృష్ణాంపేట శ్మశానంలో దహనం చేశారు. దహనం చేసేందుకు ముందు భారతిని గురించే మిత్రులు తమిళంలోనూ తెలుగులోనూ ఉపన్యసించారు. మొత్తం ఇరవైమంది గుమిగూడారు.

తమిళ బాషకు గౌరవమూ తమిళులకు కొత్త జీవమూ, తమిళనాడుకి కొత్త మార్గమూ చూపిన మహాకవి జీవితం ఇలా ముగిసింది.

భారతి-ఒక లక్ష్యం

భారతివద్ద నుంచి యువకులు నేర్చుకోవలసిన విషయాలు ఏమిటి ?

ముఖ్యంగా మూడు.

దేశాభిమానం, జాతి మత భేదాలను పాటించకపోవడం, స్త్రీ స్వాతంత్ర్యం-ఇవే.

దేశాభిమానం అంటే దాని కూకటి వేళ్ళయిన మాతృబాషాభిమానమూ మాతృ దేశాభిమానమూ కలిగి వుండడం. "నా తల్లిదండ్రులు నవ్వుతూ పాడుతూ నివసించిరి యీ దేశంలో" అన్నాడు భారతి. "తమిళనాడని వినగానే సంతోష మనే తేనె స్రవిస్తుంది చెవులలో" అని తమిళ దేశాభిమానమును ఆయన ఉద్బో ధించాడు. మాతృబాష అయిన తమిళ బాషను కూడా ఆయన ప్రశంసించాడు. మాతృబాష, తమిళనాడు, భారతదేశం ఇవన్నీ సమపాళ్ళలో చక్కగా కలిసిన దేశ భక్తియే భారతి దేశభక్తి.

భారతి దేశంలో బీదా బిక్కి అందరికీ జాతిమత భేదాలు లేకుండా సకల సౌఖ్యాలూ కలగాలని బారతి ఆశించాడు. అంటరాని తనం నశించాలని గాంధీజీ ఉద్యమం మొదలు పెట్టడానికి మునుపే, భారతి అంటరాని వారనబడే వారికి స్నేహితుడై సంచరించాడు; సంప్రదాయాలను కాదని వాళ్ళతో కలిసి భోజనం చేశాడు.

పుట్టుకచే ఎక్కువ తక్కువలు పాటించడం పాపమన్నాడు భారతి. అలాగే, మతం కారణంగా భేదాలు పాటించడాన్ని కూడా ఆయన నిరసించాడు. అన్ని మతాలు గౌరవించదగినవే అని పేర్కొన్నాడు. యేసు క్రీస్తు గురించి, అల్లా గురించి కవితలు వ్రాశాడు.

సమాజంలో సగానికి సగంమంది స్త్రీలు; అలాంటప్పుడు, స్త్రీలని బానిసలుగానే చూస్తున్నంత కాలం, దేశానికి స్వతంత్రం లభించినా, అది సగం స్వతంత్రమే అవుతుందన్న నివేదితాదేవి మాటలు ఆయన మనస్సులో బాగా నాటుకున్నాయి. ''స్త్రీని పరిభవించు పాడు బుద్ధిని బుగ్గి చేశాము'' అనీ, ''స్త్రీ పురుషులు సమాన మంటూ బ్రతికెద మీ దేశంలో'' అని గొంతెత్తి పాడాడు భారతి;

''తమిళుడా, దైవాన్ని నమ్ము'' అని గట్టిగా చెప్పిన భారతి, దైవం సోమరి పోతులకు సహాయం చెయ్యదనీ అన్నాడు. మూఢాచారములు, గుడ్డి నమ్మకాలు మొదలైన వాటిలో మగ్గడాన్ని ఆయన నిరసించాడు. కాలానికి అనుగుణంగా సంఘంలో మార్పులు రావాలనీ, కొత్త శాస్త్రాలు ఏర్పడాలనీ ఉద్బోధించాడు.

ఏ విషయం చెప్పాలనుకున్నా, ఎంత గందరగోళంగా కనిపించే పరిస్థితిని నివరించాలనుకున్నా, మనస్సులో భీతి కలిగేలా భారతి చెప్పడు. ఎప్పుడూ సాహసమూ విశ్వాసమూ కలిగేలా వ్రాసేవాడు; చెప్పేవాడు. యువకులు ఆయనవద్ద నేర్చుకో వలసిన ముఖ్య విషయమిది. ఎప్పుడూ ఉత్సాహంగా, ఆత్మ విశ్వాసంతో సంచరించే వాడు. అందువలనే భవిష్యత్తులో కలగబోయే సౌభాగ్యాన్ని ఆయన దూరదృష్టితో చెప్పగలిగాడు.

ఋజు ప్రవర్తన, సాహసం, మాటలో స్పష్టత మొదలైనవి భారతికి అలంకారాలు. అన్యాయాన్ని చూసి సహించలేక పోయేవాడు: దానికి భయపడి దాక్కునేవాడుకాదు. కీడుని కనక చూస్తే దాన్ని ''ఎదుర్కొని నలిపి వేయుము పాపా'' అని ఆయన ఉపదేశించాడు.

ఆత్మ విశ్వాసం గుండె బలం కలిగిన వాడైనా, భారతి నిగర్వి. ఎప్పుడూ ఈ ప్రపంచం గురించి ఆలోచించేవాడైనా, అందరికీ అందుబాటులో ఉండేవాడు. పిల్లలంటేనూ పరమాత్ముడంటేనూ మహా ప్రేమ.

అంతేకాదు; మనుష్యుల్నే కాక కాకి, పిచ్చుక మొదలైన వాటిని కూడా ఆయన ప్రేమించాడు. ''కదలీ కొండా మా సమూహం'' అని ఆయన ఎలుగెత్తి చాటాడు.

ఆయన ఒక నిమిష మైన ఊరికే ఉండేవాడు కాదు. చురుకుతనం, అలసట యెరగని పరిశ్రమ ఆయనకున్న సంపద.

ఆయన రచనల్ని చదివితే మనకు కలిగేవి ఆ ఉత్సాహం, చురుకుతనం, పరిశ్రమలో శ్రద్ధ మొదలైనవి.

భారత దేశవాసులు ఉన్నతస్థితిలో జీవించాలని భారతి ఎన్నో కలలు కన్నాడు. వాటిలో కొన్ని యిప్పటికే నిజమైనాయి. మిగిలనవి కూడా నిజమయ్యేందుకు యువకులు పాటుపడాలి.

భారతి కన్న కలలన్నిటినీ తెలియజేసే ఒక చిన్న గేయంతో పుస్తకం ముగిద్దాం.

దృఢమైన నిశ్చయం కావాలి


మాటలో మాధుర్యం కావాలి

తలపు మంచిది కావాలి

అనుకున్నది చేతికి కావాలి

కన్న కల నిజం కావాలి

ఎట్టయపురంలోని భారతి స్మృతి మండపం



చేజిక్కనది త్వరలోన కావాలి
ధనమూ సౌఖ్యమూ కావాలి
ధరణిలో కీర్తి కావాలి
కళ్ళు తెరిచి చూడాలి
కార్యంలో శ్రద్ధ కావాలి
స్త్రీలకి స్వాతంత్ర్యం కావాలి
దేవదేవుడు కాపాడాలి
దేశానికి లాభం కలగాలి
స్వర్గమిక్కడ కనిపించాలి
సత్యం నెలకొనాలి
ఓమ్ ఓమ్ ఓమ్ ఓమ్.

భారతి, భార్య చెల్లమ్మతో



శ్రీ. సుబ్రహ్మణ్య భారతి

C. Subramania Bharati